TGTEL/25/A0977

# తొవ్వ

స్వేగతం

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 100 | సోమవారం 08-12-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.

## గోవాకు వెళ్లే ప్రేమ జంటలకు అలర్ట్..

### వెలుగులోకి బ్లాక్‌మెయిల్ దందా..

తన హొటల్‌లో దిగిన ప్రేమ జంటలపై హొటల్ యజమాని కుట్రలకు తెరతీశాడు. ప్రేమ జంటల ప్రైవేట్ వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేయటం మొదలెట్టాడు. హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళను వీడియోలతో బ్లాక్ మెయిల్ చేశాడు. మరొకరితో పెళ్లయిందని, వదిలేయమని వేడుకున్నా వినకుండా బెదిరింపులకు గురిచేశాడు. ఈ సంఘటనకు సంబంధించి సనత్ నగర్ పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఎర్రగడ్డకు చెందిన 35 ఏళ్ల ఓ మహిళ 2023లో తన ప్రియుడితో కలిసి గోవాకు వెళ్లింది. ఆ ప్రేమ జంట యశ్వంత్ అనే వ్యక్తికి చెందిన హొటల్‌లో దిగింది.యశ్వంత్ వారు ఏకాంతంగా గడిపిన దృశ్యాలను సీక్రెట్ కెమెరా ద్వారా వీడియోలు తీశాడు. రెండేళ్లు గడిచిపోయాయి. అనుకోని కారణాల వల్ల ఆమెకు వేరే వ్యక్తితో పెళ్లయింది. ఇలాంటి సమయంలో యశ్వంత్ మహిళకు ఫోన్ చేశాడు. పాత వీడియోలు బయటపెడతానంటూ బెదిరింపులకు దిగాడు. 30 లక్షలు ఇవ్వమని డిమాండ్ చేశాడు. తనకు వేరే వ్యక్తితో పెళ్లయిందని ఆమె చెప్పింది.

## లాలాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం..

### ఇద్దరు దుర్మరణం

హైదరాబాద్, డిసెంబర్ 7

హైదరాబాద్‌లో ఆదివారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాలను శోకసంద్రంలోకి నెట్టింది. లాలాగూడ–లాలాపేట ప్రాంతం లో అతివేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కీసర నుంచి తార్నాక వైపు టిఫిన్ కోసం బయలుదేరిన నలుగురు స్నేహితులు లాలాపేట జంక్షన్ వద్దకు చేరుకున్నప్పుడు ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం 6 గంటల సమయంలో అదుపు కోల్పోయిన కారు డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్రతకు వాహనం పూర్తిగా దెబ్బతింది.ఈ ఘటనలో మల్కాజ్‌గిరికి చెందిన హర్షిత్ రెడ్డి (22), చెంగిచర్లకు చెందిన శివమణి (23) అక్కడికక్కడే మ ృతి చెందారు. మిగతా ఇద్దరిని పోలీసులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలగగా, వాహనాన్ని తొలగించి మార్గాన్ని క్లియర్ చేయడం జరిగింది. ప్రమాదానికి అతివేగమే కారణమని పోలీసులు ప్రాథమిక విచారణలో వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## "తెలంగాణ దిశా దశను మార్చనున్న గ్లోబల్ సమ్మిట్"

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- ఫ్యూచర్ సిటీ ద్వారా ప్రపంచ స్థాయి అభివృద్ధి లక్ష్యం
- అంతర్జాతీయ అతిథుల కోసం అద్భుత ఏర్పాట్లు
- రాష్ట్ర ఖ్యాతి ఖండాంతరాలకు చేరుకునే అవకాశం



హైదరాబాద్, 07 డిసెంబర్

డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగబోయే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ రాష్ట్ర భవిష్యత్తును మార్చే కీలక ఘట్టమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. "ప్రపంచ ఉన్నత నగరాల స్థాయికి తెలంగాణను తీసుకెళ్లే లక్ష్యంతో, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి రూపుదిద్దుకుంటోంది. ఇది రాష్ట్రానికి పెట్టుబడులు, ఆవిష్కరణల కేంద్రంగా నిలిచే అవకాశాన్ని తీసుకురానుంది" అని వివరించారు. సదస్సు ఏర్పాట్లు చివరి దశలో ఉన్నాయని, ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో అద్భుత వేదికను సిద్ధం చేసిందని మంత్రి తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహం, భారీ డిజిటల్ స్క్రీన్స్, ప్రాంతీయ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్ల స్టాల్స్ ఈ సమ్మిట్‌కు ఆకర్షణగా నిలుస్తాయని చెప్పారు. ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొననున్న నేపథ్యంలో భద్రత, నిఘా వ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేసినట్టు సమాచారం. ఈ సదస్సు తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌కు పునాది వేస్తుందని, పెట్టుబడులు మాత్రమే కాకుండా కొత్త ఆలోచనలకు, సాంకేతిక భాగస్వామ్యాలకు మార్గం సుగమం చేస్తుందని మంత్రి తెలిపారు. తెలంగాణను భవిష్యత్తులో పోటీ నగరాల శ్రేణిలో నిలబెట్టే లక్ష్యంతో ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నాం" అని పేర్కొన్నారు. డిసెంబర్ 8 మధ్యాహ్నం ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం, రెండు రోజులు పాటు జరుగి 9 సాయంత్రం ముగియనుంది. ఈ గ్లోబల్ సమ్మిట్ ద్వారా తెలంగాణ ఖ్యాతి అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందబోతోందని, కొత్త అవకాశాలు రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు వేయబోతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిన్నటి వరకు ఒక లెక్క..

# గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క

### సీఎం రేవంత్

**హైదరాబాద్, డిసెంబర్ 07:** రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటికి అంటే.. డిసెంబర్ 07వ తేదీకి సరిగ్గా రెండేళ్లు పూర్తవుతోంది. ఇదే సమయంలో.. ఫ్యూచర్ సిటీ వేదికగా తెలంగాణ రైజింగ్ సమ్మిట్ డిసెంబర్ 8వ తేదీన ప్రారంభకానుంది. అలాంటి వేళ సీఎం రేవంత్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా ఆదివారం స్పందించారు. జాతి కోసం.. జనహితం కోసం.. గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలన్నారు. గొప్ప కార్యా లు చేయాలంటే మహా సంకల్పం కావాలని పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం ఆ ధైర్యం ఇచ్చి.. తమ ఓటుతో గెలుపు సంకల్పం ఇచ్చి.. నిండు మనసుతో ఆశీర్వదించిన తెలంగాణ ప్రజలకు ఈ సందరరేగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అవనిపై తెలంగాణను శిఖరాగ్రాన నిలిపేం దుకు శ్రమిస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశామ న్నారు. రుణమాఫీతో రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచామని స్పష్టం చేశారు. బలహీనవర్గాల ఆకాంక్షల ను కులగణనతో కొత్త మలుపు తిప్పామని ధీమా వ్యక్తం చేశారు. వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమాన్ని సార్థకత చేశామని గుర్తు చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణం సహా.. స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టా మని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని ఈ సందరరేగా సీఎం రేవంత్ రెడ్డి అభివరి?ంచారు. నిన్నటి వరకు ఒక లెక్క.. గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరోలెక్క అని సీఎం రేవంత్ వెల్లడించారు. సోమవారం నుంచి రెండు రోజులపాటు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనుంది. ఈ సమ్మిట్‌ను తెలంగాణ గవర్నర్ జిషు?దేవ్ వర్మ ప్రారంభించను న్నారు. సోమవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసం గించను న్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో వివిధ అంశాలపై 27 సెషన్లలో చర్చలు జరగనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు హైదరాబాద్‌కు తరలిరానున్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ పరిసర ప్రాంతాల్లో దాదాపు 6 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్ 14 నుంచి గ్లోబల్ సమ్మిట్ వేదిక వరకు భారీగా పోలీసులు మోహరించారు. 2023 నవంబర్‌లో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఓటర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దాంతో పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు ఫుల్ స్టాప్ పడింది. దీంతో అదే



ఏడాది డిసెంబర్ 7వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. నేటితో ఆయన సీఎంగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తి కానుంది.

## ఉప్పల్ స్టేడియంలో మెస్సి ఫుట్‌బాల్ మ్యాచ్

- ఏర్పాట్లు పర్యవేక్షించిన బట్టి విక్రమార్క
- భద్రత, లాజిస్టిక్స్‌పై ప్రత్యేక దృష్టి దేశవ్యాప్తంగా అభిమానుల రాకకు ప్రణాళిక
- హైదరాబాద్ ప్రతిష్ఠ పెంచనున్న అంతర్జాతీయ ఈవెంట్

2



## రైజింగ్ తెలంగాణ కాదు..

## అవినీతి తెలంగాణ: ఎంపీ లక్ష్మణ్

**హైదరాబాద్, డిసెంబర్ 07:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై బీజేపీ నేతలు నిప్పులు చెరిగారు. ఆదివారం హైదరాబాద్‌లో ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన పేరుతో.. కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలతో కూడిన ఛార్జ్‌షీట్‌ను ఈ కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందరరేగా రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలన.. వంచన పాలన తప్పితే మరొకటి కాదని మండిపడ్డారు. రేవంత్ పాలన 420 అని.. ఆయనది ఫేక్ పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 420 హామీలతో రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలను వంచించారని విమర్శించారు. ఈ హామీలపై తెలంగాణ ప్రజలతోపాటు బీజేపీ సైతం ప్రశ్నిస్తోందని స్పష్టం చేశారు. ప్రశ్నిస్తున్న సమాజానికి సమాధానం చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సూచించారు. రేవంత్ రెడ్డికి చిత్త శుద్ధితోపాటు



నిజాయితీ ఉంటే ఒక్కొక్క ప్రశ్నకు జవాబు చెప్పాలన్నారు. మోసం చేయడం.. ప్రజల ద ృష్టిని మళ్లించడం సీఎం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్యని ఎంపీ లక్ష్మణ్ అభివరి?ంచారు. రైజింగ్ తెలంగాణ అంటే ఏమిటో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు. రైజింగ్ తెలంగాణ.. డ్రగ్స్ కల్చర్‌గా మారిపోయిందని, రైజింగ్ తెలంగాణలో గన్ కల్చర్ పెరిగిపోయిందంటూ ఆరోపించారు.

## మోదీజీ నాకు న్యాయం చేయండి ప్లీజ్..

### పాక్ మహిళ ఆవేదన..

'మోదీజీ.. ప్లీజ్ నాకు న్యాయం చేయరూ..' అని పాకిస్థాన్‌కు చెందిన ఓ మహిళ భారత ప్రధాని నరేంద్ర మోదీని కోరారు భర్త తనను కరాచీలో వదిలేసి.. భారత్‌లో రహస్యంగా మరో పెళ్లికి సిద్ధమయ్యాడని ఆరోపిస్తూ.. ఈ తరుణంలో మీరే నాకు న్యాయం చేయాలని మోదీని అభ్యర్థించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వివరాల్లోకెళితే... పాక్‌కు చెందిన నిఖితా నాగ్‌దేవ్ అనే మహిళ.. అదే దేశానికి చెందిన విక్రమ్ నాగ్‌దేవ్ అనే వ్యక్తిని 2020 జనవరి 26న హిందూ సంప్రదాయ పద్ధతి లో వివాహమాడారు. పెళ్లైన కొద్దిరోజులకే 2020 ఫిబ్రవరి 26న ఆమెను ఇండియా కు తీసుకొచ్చారు విక్రమ్. కొన్ని నెలల తర్వాత.. వీసా సమస్య సాకుతో 2020 జులై 9న ఆమెను బలవంతంగా అటారీ సరిహద్దు వద్ద వదిలేసి ఒంటరిగా పాక్‌కు పంపించారు.

# డిసెంబర్ 9ను 'విజయ్ దివాస్'గా ఘనంగా జరుపుకోండి : కేటీఆర్ పిలుపు

- తెలంగాణ ఉద్యమంలో కీలక మలుపు తిరిగిన చారిత్రక రోజు
- నియోజకవర్గ కేంద్రాల్లోనే కార్యక్రమాలు నిర్వహించాలని సూచన
- కేసీఆర్ దీక్ష ఫలితాన్ని గుర్తుచేసే ప్రజా కార్యక్రమాలు

హైదరాబాద్, డిసెంబర్ 7

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9ని 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించుకోవాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులతో జరిగిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రజా ఉద్యమ చరిత్రలో ఈ తేదీ ప్రత్యేకమైన ప్రాధాన్యం కలిగి ఉందని, రాష్ట్ర పుట్టుకకు దారితీసిన రాజకీయ పరిణామాలను కొత్త తరాలకు గుర్తుచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన రోజే డిసెంబర్ 9 అని కేటీఆర్ గుర్తుచేశారు. నవంబర్ 29న నిర్వహించిన 'దీక్షా దివాస్' కార్యక్రమాన్ని ఉదాహరణగా చూపుతూ, 11 రోజుల దీక్ష ఫలితాన్ని ప్రతిబింబించిన ఈ తేదీని రాష్ట్రం గెలుపు సాధించిన రోజుగా గుర్తించి సంబరాలు నిర్వహించుకోవాలని సూచించారు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగం, ఉద్యమకారులు, విద్యార్థులు పోరాడిన ఆత్మబలం ఎప్పటికీ మరవరాదని ఆయన పేర్కొన్నారు. చారిత్రక సందర్భాన్ని స్మరించేందుకు కార్యక్రమాలు సమగ్రంగా సాగాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ స్థాయిలో కాకుండా, కేవలం నియోజకవర్గ కేంద్రాల్లోనే కార్యక్రమాలు నిర్వహించాలని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్ల పంపిణీ, పార్టీ కార్యాలయాల వద్ద పింక్ బెలూన్లను గాలిలోకి ఎగురవేయడం వంటి కార్యక్రమాలను చేయాలని సూచించారు. ప్రజలకు, మీడియాకు తెలంగాణ పోరాటం, నాయకత్వం, త్యాగాల ప్రాముఖ్యతను తెలియజేయడానికి మీడియా సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. హైదరాబాద్‌లోని నిమ్స్ మరియు గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగనున్నాయి. కేసీఆర్ దీక్ష విజయవంతమైన ప్రదేశంగా నిమ్స్ గుర్తింపు పొందినందున, అక్కడ నిర్వహించే కార్యక్రమానికి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యం వహించనున్నట్లు సమాచారం. నగర నాయకత్వం ఎంతో మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని కేటీఆర్ సూచించారు. ఇంకో రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో, జిల్లా అధ్యక్షులు, పార్టీ శ్రేణులు సమన్వయం



చేసుకుని ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 'విజయ్ దివాస్'ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు



హైదరాబాద్, డిసెంబర్ 7

తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టులు మరియు రోప్‌వేలు ఏర్పాటు కోసం ప్రణాళికలు వేగంగా ముందుకు సాగుతున్నాయి. వరంగల్, ఆదిలాబాద్, రామగుండం వంటి ప్రాంతాల్లో కొత్త విమానాశ్రయాలు, యాదగిరిగుట్ట, హనుమాన్ కొండ, నాగార్జునసాగర్, మంథని రామగిరి కోటలకు రోప్‌వేలు ఏర్పాటుకు చర్యలు చేపట్టబడ్డాయి. వచ్చే ఏడాది నుంచి కొత్త విమాన సర్వీసులు ప్రారంభం కానున్నా యి. రాష్ట్రం మౌలిక సదుపాయాలను మెరుగు పరచడంలో భారీ నిధులను కేటాయిస్తోంది. రహదారులు–భవనాల శాఖ గత రెండు సంవత్సరాల్లో 6,617 కోట్ల విలువైన 239 ప్రాజెక్టులకు ఆమోదం ఇచ్చింది, వీటిలో 1,659 కి.మీ. రహదారులు మరియు 62 వంతెనలు ఉన్నాయి.

**తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యాల మేరకు**

వైపులా, 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యాల మేరకు రాష్ట్రంలో రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్లు, ఆరు వరుసల రహదారి నిర్మాణం, హ్యామ్ పద్ధతిలో రోడ్ల అభివ ృద్ధి, మరియు ముఖ్యమైన రహదారుల ప్రమాద నివారణ పనులు చేపట్ట బడ్డాయి. వచ్చే ఏడాది రాష్ట్రంలో జరగనున్న ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సు ద్వారా పెట్టుబడులు సమకూరి, అభివ ృద్ధికి వేగం వచ్చేఅవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది.

## విమాన ప్రయాణికుల ఇబ్బందులు తగ్గించేందుకు

# చర్యలు వేగవంతం : రామ్‌మోహన్ నాయక్

- నిరంతర సమీక్షలు, స్టేక్‌హోల్డర్లతో సమావేశాలు
- పెద్దలు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాల ఆదేశం
- ఇండిగోకు రీఫండ్, కమ్యూనికేషన్‌పై కఠిన దిశానిర్దేశం

న్యూఢిల్లీ, 07 డిసెంబర్

విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న అడ్డంకులు, అసౌకర్యాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టింది. గత నాలుగు రోజులుగా విమాన నెట్‌వర్క్ సమస్యల నేపథ్యంలో, రియల్‌టైమ్ పరిస్థితులను పర్యవేక్షిస్తూ, స్టేక్‌హోల్డర్లతో నిరంతర సమీక్షలు నిర్వహించినట్లు కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయక్ తెలిపారు. ఆపరేటర్లు, విమానాశ్రయ డైరెక్టర్లు, గ్రౌండ్ హ్యాండ్లింగ్ ఏజెన్సీలు మరియు ఇతర సంబంధిత శాఖలతో వరుస సమావేశాలు జరిపి, సమస్యల పరిష్కారానికి తక్షణ సూచనలు ఇచ్చామని మంత్రి పేర్కొన్నారు. విమాన రద్దులు, ఆలస్యాల వల్ల ఇబ్బందులకు గురైన ప్రయాణికులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఆపరేటర్లను ఆదేశించారు. ప్రత్యేకించి వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులకు గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇండిగో సంస్థకు ప్రయాణికులకి విమాన రద్దులు, ఆలస్యాలపై సమయానికి సమాచారం ఇవ్వాలని, రద్దయిన లేదా ఎక్కువ ఆలస్యమైన విమానాలకు సంబంధించిన రీఫండ్‌లను ఈ రోజు సాయంత్రం 8 గంటల్లో పూర్తి చేయాలని కేంద్రం స్పష్టంగా ఆదేశించింది. ప్రయాణికుల హక్కుల పరిరక్షణలో రాజీ లేదని మంత్రి తెలిపారు. విమానయాన వ్యవస్థ సాధారణ స్థితికి చేరువలో ఉందని, కార్యకలాపాలు పూర్తిగా స్థిరపడే వరకు క్రమబద్ధమైన సవరణ చర్యలు కొనసాగుతాయని రామ్ మోహన్ నాయక్ వెల్లడించారు. విమానయాన రంగంలో ప్రయాణికులకు



తక్షణ సేవ, పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం ముఖ్యమని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది.

## బీఆర్ఓ నిర్మించిన 125 ప్రాజెక్టులు జాతికి అంకితం



లెహ్: దేశవ్యాప్తంగా బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ నిర్మించిన 125 ప్రాజెక్టులను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారంనాడు లెహ్ నుంచి జాతికి అంకితం చేశారు. దేశ సరిహద్దుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ఈ ప్రాజెక్టులే నిదర్శనమని అన్నారు. వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాజెక్టులను రూ.5,000 కోట్ల వ్యయంతో లద్దాఖ్, జమ్మూకశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, పశ్చిమబెంగాల్, మిజోరాంలలో నిర్మించారు. ఇందులో భాగంగా 28 రహదారులు, 93 వంతెనలు, మరో నాలుగు ఇతర ప్రాజెక్టులను బీఆర్ఓ నిర్మించింది. బీఆర్ఓ చరిత్రలో ఒకేరోజు ఇన్ని ప్రాజెక్టులు ప్రారంభం కావడం ఇదే ప్రథమం. ఈ సందరరేగా లెహ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, ఆత్మనిరర్ భారత్‌కు అనుగుణంగా నూతన సాంకేతికతతో సకాలంలో ప్రాజెక్టులను బీఆర్ఓ పూర్తిచేయడం అభినందనీయమని అన్నారు. మన సైనికులు సమర్థవంతంగా పనిచేసేందుకు రోడ్ నెట్‌వర్క్, రియల్ టైమ్ కమ్యూనికేషన్, ఉపగ్రహ ఆధారిత నిఘా వంటి సౌకర్యాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. మన సైనికుల శౌర్యం, ధైర్యం మనందరికీ స్ఫూర్తిదాయకమని, దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు ఈ ప్రాజెక్టులు అంకితమని పేర్కొన్నారు. సరిహద్దు రోడ్లు జాతీయ భద్రతకు లైఫ్‌లైన్లని అభివరి?ంచారు. సాయుధ బలగాలు, బీఆర్ఓ సిబ్బంది, సరిహద్దు ప్రాంతాల్లోని పౌరులు కలిసి జాతీయ భద్రతకు రక్షణకవచాలుగా ఉన్నారని ప్రశంసించారు. ఈ అనుబంధం ఇలాగే కొనసాగుతుండాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ విద్యారంగంపై కేంద్ర, రాష్ట్రాల 'ముప్పేట దాడి'

## - టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్




**మహబూబాబాద్**

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం వెంకట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక మహిళ జూనియర్ కళాశాలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ విస్తృత సమావేశం మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశములో ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రభుత్వ విద్యారంగంపై 'ముప్పేట దాడి'కి పాల్పడుతున్నాయని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జాతీయ విద్యా విధానం 2020 పేరుతో దేశవ్యాప్తంగా విద్యారంగంలో మార్పులు తెస్తూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అదే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం 'ఇంటిగ్రేటెడ్ పాఠశాలల' కాన్సెప్ట్‌ను ముందుకు తెచ్చి రాష్ట్ర విద్యారంగ అభివృద్ధికి తూట్లు పొడుస్తోందని విమర్శించారు. మెజారిటీ గ్రామీణ, పేద విద్యార్థులు చదువుకునే జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన తక్షణ అవసరం ఉందని, వాటిని నిర్లక్ష్యం చేయడం సమాజానికి తీరని నష్టమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి భంగం కలిగించేలా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నిధుల కోసం పూర్తిగా కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోందని, తద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను, విధానాలను రాష్ట్రంలో అమలు చేయక తప్పడం లేదని వెంకట్ గారు పేర్కొన్నారు. ఈ ధోరణి రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తోందని, విద్య తప్పనిసరిగా రాజ్యాంగంలోని రాష్ట్ర జాబితాలో ఉండాలని యుటిఎఫ్ తరపున గట్టిగా డిమాండ్ చేశారు. విద్యావిధానం శాస్త్రీయంగా, స్థానిక సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలని, కేవలం జాతీయ స్థాయి విధానాలు స్థానిక అవసరాలను తీర్చలేవని ఆయన అన్నారు. నాణ్యమైన విద్యను అందించాలంటే కేవలం ఆన్‌లైన్ పర్యవేక్షణ సరిపోదని వెంకట్ గారు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఎఫ్ ఆర్ ఎస్, ఆన్‌లైన్ మానిటరింగ్ విధానాల వల్ల ఉపాధ్యాయులపై పనిభారం పెరుగుతోందే తప్ప, విద్య ప్రమాణాలు మెరుగుపడటం లేదన్నారు. దీనికి బదులు, భౌతిక పర్యవేక్షణ జరగాలని, దీని కోసం మండల, జిల్లా స్థాయిలలోని ముఖ్యమైన విద్యాశాఖ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎంఈఓ డిప్యూటీ డీఈ డీఈఓ పోస్టులను రెగ్యులర్‌గా భర్తీ చేయకుండా తాత్కాలిక సిబ్బందితో నెట్టుకొస్తున్నారని, ఇది విద్యా నిర్వహణపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాఖుబ్, ఉపాధ్యక్షులు నామ వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగమల్లయ్య, జిల్లా కార్యదర్శులు నందిగామ జనార్ధనా చారి , వివేక్, రమేష్, మంజుల , హుస్సేన్, మంజుల, హరినాయక్, సంజీవ అన్ని మండలాల బాధ్యులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**కృతజ్ఞతలతో.....**
**షేక్ యాకూబ్**
**జిల్లా ప్రధాన కార్యదర్శి**

### పెట్టుబడులు, ఉపాధి, భవిష్యత్ అభివృద్ధి లక్ష్యంగా

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభం

**భారత్ ఫ్యూచర్ సిటీలో అద్భుత ఏర్పాట్లు**

**44 దేశాల నుంచి 154 అంతర్జాతీయ అతిథులు**

**27 అంశాలపై చర్చలు, సాంస్కృతిక మహోత్సవం**

**హైదరాబాద్, 07 డిసెంబర్**

రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేస్తూ పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించడం లక్ష్యంగా రెండు రోజుల తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో రూపొందించిన ఆతిథ్య, సదస్సు ఏర్పాట్లు అంతర్జాతీయ ప్రమాణాలతో అందరినీ ఆకట్టుకునేలా రూపుదిద్దుకున్నాయి. సదస్సుకు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు హాజరుకానుండటంతో ఈవెంట్ అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. అగ్రరాజ్యం అమెరికా నుంచి 46 మంది కంపెనీ ప్రతినిధులు పాల్గొనడం, గ్లోబల్ పరిశ్రమల మద్దతు తెలంగాణ వైపు మొగ్గు చూపుతోందని సూచిస్తోంది. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు, యాజమాన్య స్థాయి ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొనడం, పెట్టుబడులు, ఆవిష్కరణల దిశలో కీలక అవకాశాలను తెస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సదస్సును డిసెంబర్ 8న మధ్యాహ్నం 1.30 గంటలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లాంఛనంగా ప్రారంభిస్తారు. తొలి రోజు ప్రారంభ కార్యక్రమానికి సుమారు రెండు వేల మంది దేశ, విదేశీ అతిథులు హాజరుకానున్నారు.

ప్రపంచ ఆర్థిక, సామాజిక రంగాలపై విలువైన ప్రసంగాల కోసం నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, కైలాష్ సత్యార్థి, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈవో జెరెమీ జుర్గెన్స్, ట్రంప్ మీడియా-టెక్ గ్రూప్ సీఈఓ ఎరిక్ స్వైడర్, బయోకాన్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్-షా తదితరులు హాజరు కాబోతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2.30 గంటలకు సదస్సునుద్దేశించి దేశ, విదేశీ అతిథులకు ప్రసంగిస్తారు. తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ సహకారం, ప్రజాపాలనలో కొత్త విధానాలు, విజన్ 2047 లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీ ప్రణాళికలపై ముఖ్యమంత్రి వివరించనున్నారు. రెండు రోజుల పాటు సదస్సులో మొత్తం 27 అంశాలపై చర్చలు జరుగనున్నాయి. ఇందుకోసం ప్రత్యేక సెమినార్ హాళ్లు సిద్ధం చేయగా, మొత్తం ప్రాంగణం ఆధునిక సాంకేతిక వాతావరణంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. అతిథులకు సాంస్కృతిక ప్రదర్శనల రూపంలో తెలంగాణ ప్రత్యేకతను పరిచయం చేయడానికి కొమ్ము కోయ, గుస్సాడీ, బోనాలు, పేరిణి నాట్యం వంటి పలు నృత్యరూపాలను ప్రదర్శించనున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి ప్రత్యేక సంగీత కార్యక్రమంతో పాల్గొననున్నారు. అతిథులకు తెలంగాణ పర్యాటక వారసత్వాన్ని పరిచయం చేయడానికి బుద్ధవనం పర్యటన, ప్రత్యేక సావనీర్ల బహుమతులు అందించే ఏర్పాట్లు చేశారు. ఈ గ్లోబల్ సమ్మిట్ ద్వారా తెలంగాణ ఖ్యాతి మరింత ఎత్తుల్లో నిలవడంతో పాటు, పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాల రూపంలో రాష్ట్రానికి ఉత్తేజకరమైన మార్పులు రావాలని ప్రభుత్వం ఆశిస్తున్నది.

# అహ్మద్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ కాలనీని సందర్శించిన కవిత

**ప్రజా సమస్యలపై దృష్టి**

**కాలనీ వాసులతో మాట్లాడిన జాగృతి అధ్యక్షురాలు**

**నీరు, వైద్యం, డ్రైనేజీపై ఆందోళనలు**

**మౌలిక సదుపాయాల మెరుగుదలపై ఆశలు**





**మేడ్చల్, డిసెంబర్ 7**

మేడ్చల్ నియోజకవర్గంలోని అహ్మద్ గూడ డబుల్ బెడ్‌రూమ్ కాలనీని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సందర్శించారు. ప్రభుత్వం కట్టిన కాలనీ జీవన పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు ఆమె పర్యటించగా, స్థానికులు పెద్ద సంఖ్యలో వచ్చి తమ సమస్యలను వివరించారు. ఇంటింటికీ వెళ్లి జీవన పరిస్థితులను పరామర్శించిన కవిత, అనేక అంశాలపై నివాసితుల అభిప్రాయాలను తీసుకున్నారు. కాలనీ ప్రజలు, తాగునీటి సరఫరా తీవ్ర సమస్యగా ఉందని కవితకు తెలిపారు. శుద్ధమైన నీరు అందక రోజువారీ జీవనంలో ఇబ్బందులు పడుతున్నామని, వేసవిలో పరిస్థితి మరింత కష్టంగా మారుతుందని వారు చెప్పారు. వైద్య సదుపాయాల లేనితనం కూడా ప్రధాన సమస్యగా ఉందని, చిన్నపాటి వ్యాధులకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని స్థానికులు తెలిపారు. ఈ అంశాలను అధికారులతో చర్చించి పరిష్కారం కోసం కృషి చేస్తామని కవిత హామీ ఇచ్చినట్లు సమాచారం. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పనిచేయకపోవడం వల్ల కాలనీ పరిస్థితి దారుణంగా ఉందని వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో రహదారులు మురుగుతో నిండిపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. పిల్లలు, వృద్ధుల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. చెత్త నిర్వహణ, పరిశుభ్రత వంటి అంశాలు కూడా నిర్లక్ష్యం పాలవుతున్నాయని వారు తెలిపారు. కవిత కాలనీ పరిస్థితిని పరిశీలించి, సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం నుంచి మరింత స్పందన అవసరమని ఆమె అభిప్రాయపడినట్లు వర్గాలు చెబుతున్నాయి. అధికారుల స్థాయి నుంచి తక్షణ నిర్ణయాలు తీసుకుంటే కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు కొంత ఉపశమనం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉప్పల్ స్టేడియంలో మెస్సి ఫుట్‌బాల్ మ్యాచ్

**ఏర్పాట్లు పర్యవేక్షించిన బట్టి విక్రమార్క**

**భద్రత, లాజిస్టిక్స్‌పై ప్రత్యేక దృష్టి**

**దేశవ్యాప్తంగా అభిమానుల రాకకు ప్రణాళిక**

**హైదరాబాద్ ప్రతిష్ఠ పెంచనున్న అంతర్జాతీయ ఈవెంట్**



**హైదరాబాద్, 07 డిసెంబర్**

ఉప్పల్ స్టేడియంలో జరగనున్న లియోనెల్ మెస్సి ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి పరిశీలించారు. దేశం నలుమూలల నుంచి అభిమానులు భారీగా తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, భద్రతా ఏర్పాట్లు, లాజిస్టిక్స్, పార్కింగ్ వంటి అంశాలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ క్రీడా వేదికగా నిలబెట్టడానికి ఈ కార్యక్రమం కీలకం అవుతుందని బట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. స్టేడియం లోపల, బయట నియంత్రణ, ప్రేక్షకుల ప్రవేశం, రాకపోకల సౌకర్యం, అత్యవసర సేవలు వంటి అంశాలను సమన్వయంతో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. "ప్రేక్షకుల భద్రతే ప్రధాన ఆధిక్యం" అని అన్నారు. మెస్సి మ్యాచ్ హైదరాబాద్‌కు క్రీడా పర్యాటకంలో కొత్త అవకాశాలను తెస్తుందని, అంతర్జాతీయ ప్రతిష్ఠను మరింతగా పెంచుతుందని బట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఈవెంట్‌ను అత్యున్నత ప్రమాణాల మీద నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# ఖానాపురంలో కాంగ్రెస్ పార్టీకి విజయావకాశాలు..

**అభ్యర్థి మై పాషా కి ప్రజల బ్రహ్మ రథం**

**తొవ్వ స్వాగతం,డిసెంబర్ 7:'**



తోఉురు మండలం లోని ఖానాపురం పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి విజయావకాశాలు మెండుగా కనిపిస్తున్నాయ్ గ్రామ ప్రజలు ఏకమై అభ్యర్థి ఎండి మై పాషా ను ఎన్నికలో బరిలో నిలోచోబెట్టారు ఎంతమంది ఎన్ని ప్రలోభాలు పెట్టిన మై పాషా కె మా మద్దతు వుంటుందని గ్రామా యువత మహిళలు పెద్దలు ముక్త కంఠం తో హామీ ఇస్తున్నారు.ఇక పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మైపాషా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ప్రజల తో ఆయనకు ఉన్న సంబంధాలను పరిశీలించి అయన ను అభ్యర్థిగా ప్రకటించారు . రానున్న 3 ఏండ్లలో ఖానాపురం అభివృద్ధికి అన్నివిధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అభ్యర్థి మై పాషా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఖానాపురం సర్పచ్ అభ్యర్థిగా తనను నిలోచోబెట్టిన ప్రజలకు తాను అన్ని విధాలుగా అండగా ఉండి ఉత్తమ గ్రామా పంచాయతీగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు.

# గ్లోబల్ సమ్మెటే ప్రారంభ వేళ..

## సీఎం కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబర్ 07:** విశ్వనగరం హైదరాబాద్‌లో ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన పలు బహుళ జాతి సంస్థలు.. అతి పెద్ద కార్యాలయాలను ఏర్పాటు చేశాయి. దీంతో ఈ నగరం ప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది. తాజాగా హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీ వేదికగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభం కానుంది. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించే ఈ సదస్సుకు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. వివిధ రహదారులకు ప్రపంచ ప్రఖ్యాతి చెందిన వ్యక్తులు, సంస్థల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. రావిర్యాల వద్ద నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును అనుసంధానించే గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రహదారికి రతన్ టాటాపేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. భారత్‌లో సాంకేతికతతో పాటు పారిశ్రామిక రంగంలో ఆయన చేసిన కృషికి నివాళిగా ఇప్పటికే రావిర్యాల వద్ద ఇంటర్ చేంజ్‌కు టాటా పేరు పెట్టిన సంగతి తెలిసిందే. యూనైటెడ్ స్టేట్స్ కాన్సులేట్ జనరల్ పక్కనే ఉన్న రహదారికి డోనాల్డ్ ట్రంప్ అవెన్యూ అని పేరు పెట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఇప్పటికే కేంద్ర విదేశీ మంత్రిత్వ శాఖతోపాటు అమెరికా రాయబార కార్యాలయానికి లేఖ సైతం రాసింది. హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని ప్రాంతానికి గూగుల్ స్ట్రీట్ అని పిలుస్తారన్న విషయం విదితమే. అలాగే మైక్రోసాఫ్ట్ రోడ్డు, విప్రో జంక్షన్ పేర్లపై ప్రభుత్వం పరిశీలన చేస్తోంది. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచనకు తెర తీసినట్లు తెలుస్తోంది. నగరంలోని రహదారులకు అంతర్జాతీయ కంపెనీలు - ప్రముఖులకు గౌరవంగా పేర్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# కడశిల్ప బడి గోడలపై...
# రంగులద్దుకున్న పేద పిల్లల ఆశలు

**ఆగిన "నాడు-నేడు" పనులు సొంత డబ్బుతో స్కూల్‌కు జీవం పోసిన ఆదర్శ**

**పత్రికా ప్రతినిధి, ప్రశాంత్. రాం చరణ్.**

**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం నుంచి ప్రత్యేక కథనం**





సొంత ఖర్చులతో కడశిల్ప ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గోడలకు రంగులు వేయించి, నిలిచిపోయిన ప్రభుత్వ పనులపై తమ నిరసనను, నిబద్ధతను చాటుకున్నారు. పత్రిక ప్రతినిధి, గోపినాయక ప్రశాంత్, గోపినాయక రామ్ చరణ్. వీరితో పాటు గ్రామ యువత చూపిన చొరవ నేడు ఏజెన్సీ మారుమూల గ్రామమైన కడశిల్ప పాఠశాల పిల్లల చదువుల దయనీయ పరిస్థితికి అద్దం పడుతోంది.

### అసంపూర్తిగా... అర్ధాంతరంగా ఆగిన నిర్మాణం!

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి మండలం, కొత్తపాలెం పంచాయితీ, కడశిల్ప గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితి గుండెను మెలిపెడుతుంది. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నాడు-నేడు' కార్యక్రమం ఈ బడికి మంజూరైంది. కానీ ఏమైందో ఏమో! పనులు అర్ధాంతరంగా, అకస్మాత్తుగా ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. నాలుగు గోడల మధ్య కూర్చొని చదువుకోవాల్సిన పసిపిల్లలు, అసంపూర్తిగా ఉన్న భవనంలో, కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేని స్థితిలో విద్యనభ్యసించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఒకవైపు గొప్ప గొప్ప ప్రకటనలు, మరోవైపు కడశిల్ప బడి పిల్లల కళ్లలో కన్నీళ్లు. పిల్లలు మంచి విద్యను నేర్చుకోవడానికి అవసరమైన కనీస వసతులు కూడా లేని ఈ స్కూల్ బిల్డింగ్, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు కనిపించకుండా పోయిందా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

కేవలం వార్త రాసి వదిలేయలేదు... చేతల ద్వారా సమాధానం చెప్పారు! పత్రికా ప్రతినిధిగా పనిచేస్తున్న గోపినాయక ప్రశాంత్, మరియు గోపినాయక రామ్ చరణ్‌లు, కేవలం సమస్యలను వెలికి తీయడమే కాక, ఆ సమస్యకు తమ వంతు పరిష్కారాన్ని అందించారు. ప్రభుత్వానికి పదేపదే విన్నవించినా, అధికారుల నిర్లక్ష్యం వీడని నేపథ్యంలో, ఆ విలేకరు ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు.

### సొంత డబ్బుతో రంగులు!

వారి మంచి మనసుతో, పాఠశాలలో ఉన్న ప్రస్తుత దయనీయ సమస్యను పరిగణనలోకి తీసుకొని, పాఠశాల గోడలకు తామే రంగులు వేయించాలని నిర్ణయించుకున్నారు. వారి చొరవకు తోడు గ్రామ యువత అయిన పి.కాంతి కుమార్, ఎస్. సాయితేజ, జి. అజయ్, ఎస్, దారబాబు (చిన్న) పి. కళ్యాణ్, జి. సుశాంత్, ఎం. దిలీప్ లు నడుం బిగించారు. వీరంతా కలిసికట్టుగా, కూలిపనులకోసం కేటాయించుకోవాల్సిన సొంత డబ్బుతో రంగులు కొని, శ్రమదానం చేసి పాఠశాల గోడలకు అందమైన రంగులు వేశారు. పిల్లలకు చదువుపై ఆసక్తి పెరగడానికి, పాఠశాల ఆకర్షణీయంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

### చదువుల దేవాలయానికి కొత్త శోభ

గోడలకు రంగులు వేయడంతో ఆ చిన్న పాఠశాలకు కొత్త శోభ వచ్చింది. చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. గోడ రంగుల అనంతరం, పాఠశాలలో అవసరమైన ఇంగ్లీషు,తెలుగు గోడ చార్టులు అంటించి, వంట వార్పు కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "ఈ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి చదువు చెప్పాలంటే, ఆ పాఠశాల బాగుండాలి. అప్పుడే పిల్లలు రోజుకు బడికి ఉత్సాహంగా వచ్చి, మంచి మంచి విషయాలు నేర్చుకుంటారు. మా పిల్లలకు ఆకర్షణీయంగా ఉండాలంటే, పాఠశాల ఆకర్షణీయంగా ఉండాలి." అని గట్టిగా చెప్పారు. ?వారి మాటల్లో ఉన్న ఆవేదన, ప్రేమ స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో జి.సూరి బాబు, పి. అనిల్, జి సునీల్, జి. హరిబాబు వంటి పెద్దలు కూడా పాల్గొని మద్దతు తెలిపారు.

### ప్రభుత్వమా... ఇది చూసైనా కళ్లు తెరవండి!

ఒకవైపు కోట్ల రూపాయలతో కూడిన పథకాలు. మరోవైపు, తమ సొంత ఖర్చులతో ప్రభుత్వ బడికి రంగులు వేస్తున్న చిరు విలేకరు, యువత. ఈ దృశ్యం మన రాష్ట్ర వ్యవస్థకు, బాధ్యతలకు ఒక ప్రశ్న చిహ్నం.

### అధికారులారా...

కడశిల్ప గ్రామంలోని పేద గిరిజన పిల్లల చదువుల భవిష్యత్తు అర్ధాంతరంగా ఆగిపోవడానికి, పనులు నిలిచిపోవడానికి కారణం ఏమిటి? పత్రికా ప్రతినిధి, యువత శ్రమ దానం చేసేంత దయనీయ స్థితికి ఈ పాఠశాలను ఎవరు నెట్టారు?

### ప్రజా ప్రతినిధులారా..

సామాజిక స్పృహతో మీరు చేపడుతున్న పనులకు ఈ కథనం ఒక నిదర్శనం. ప్రజల సొంత డబ్బుతో నడిచే ఈ 'నాడు-నేడు' వైఫల్యంపై మీ గళం వినిపిస్తారా? కడశిల్ప చిన్నారుల బంగారు భవిష్యత్తు కోసం, నిలిచిపోయిన నాడు-నేడు పనులను తక్షణమే పూర్తిచేసి, వారి చదువుల దేవాలయానికి పూర్తిస్థాయి వసతులను కల్పించాలని గ్రామ ప్రజల పక్షాన మనవి చేస్తున్నాం. పిల్లల నవ్వులను కొనసాగించడానికి ప్రభుత్వం కదిలి వస్తుందా?

# కాంగ్రెస్ కలహ కర్ణాటకం!



తనను తాను ఓడించుకో వడంలోను, తనకు తాను నష్టం కలిగించుకోవడంలోను పోటీపెడితే స్వర్ణపతకం దక్కేది కాంగ్రెస్ పార్టీకే అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. కర్ణాటక కాంగ్రెస్‌లోని 'అంతర్నాటకం' ఇప్పటికే అనేక వారాలుగా మీడియా సాక్షిగా ఎడతెగ కుండా ప్రదర్శితమవుతోంది. 'కౌన్ బనేగా ముఖ్యమంత్రి' అనే కాంగ్రెస్ తాజా రాజకీయ నాటకమది. పార్టీ అధిష్ఠానం ఆదేశం మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ పదవిని ఆశిస్తున్న డీకే శివకుమార్ (డీకేఎస్) మధ్య ఇటీవల జరిగిన ఉదయం ఉపాహార సమావేశంలో మెనూతో పాటు ప్రతి చిన్న విశేషాన్నీ మీడియా సవివరంగా నివేదించింది, విశ్లేషించింది. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఒకరు, కైవసం చేసుకునేందుకు మరొకరు కలహించుకుం టుండగా, ఎటూ పాలుపోని పార్టీ హై కమాండ్ ఆ ఉభయులనూ సంయమ నపర చలేకపోతోంది. గందరగోళం, నియంత్రణ రాహిత్యం పెరిగిపోతోంది. ఈ శోచనీయ పరిస్థితులకు బాధ్యులు ఎవరు? గతించిన మంచి రోజులలో అయితే ఆ ఇరువురికీ కాంగ్రెస్ సముచిత ప్రాధాన్య మివ్వగలిగి ఉండేది. అయితే అటువంటి సానుకూల పరిస్థితులు ఇప్పుడు బొత్తిగా లేవు. భారతదేశ పురాతన రాజకీయపక్షం ఇప్పుడు శక్తిహీనమైపోయింది. అధికార వైభవం గతించిన చరిత్రగా ఉన్నది. పార్టీలో నాయకుల మధ్య ఘర్షణలను సామరస్యపూర్వకంగా పరిష్కరించగల రాజకీయ నైపుణ్యాలు దాదాపుగా నిర్వీర్యమైపోయాయి. నాయ కత్వ తగాదాలకు పరిష్కా రంగా ముఖ్యమంత్రి పదవి లో, పోటీదారులను ఒకరి తరువాత మరొకరిని నియ మించే పద్ధతిని అనుసరి ంచేందుకు కాంగ్రెస్ ప్రయ త్నించింది. నిర్మొహ మాటం గా చెప్పాలంటే అదొక విడ్డూరమైన ఆలోచన. ఆచరణ యోగ్యం కానిది. కనుకనే అది పనిచే యలేదు. ముఖ్యమంత్రిగా నియమి తుడైన నేత రెండున్నర సంవత్సరాల పాటు కొనసా గి, ఆ తరువాత మిగతా రెండున్నర సంవత్సరా లకుగాను ఆ పదవిని తన ప్రత్యర్థి లేదా మరొకరికి అప్పగిస్తాడా? ఈ దేశంలో ఏ నాయకుడూ స్వచ్ఛందంగా సీఎం పదవిని వదులుకోడు, అందునా ఈ కాలంలో. సిద్ధరామయ్య రెండున్నర సంవత్సరాలు ముఖ్య మంత్రిగా ఉన్న తరువాత, ఆ పదవిలో నియమిస్తామని శివకుమా ర్‌కు కాంగ్రెస్ జాతీయ నాయకత్వం నిజంగా హామీ ఇచ్చి ఉంటే, అది, విఫలమైన పద్ధతిని మళ్లీ అనుసరించడమే అవుతుంది. ఉపయుక్తమైన ఆలోచనేనా ఇది? గతంలో రాజస్థాన ్‌లోనూ, ఛత్తీస్‌గఢ్‌లోనూ ఈ పద్ధతిని అనుసరించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమ య్యాయి. పార్టీలో అంతర్గత కలహాలు పెరిగిపోయాయి. ఫలితంగా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పరాజ యం పాలయ్యాయి. మరి కర్ణాటకలో ఇప్పుడు ఆ పద్ధతి ఎందుకు పనిచేస్తుంది?

### సమస్యేమిటంటే

కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ బాగుకు కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి పార్టీ 'హై కమాండ్' సుముఖంగా లేదు. కఠిన నిర్ణయాలు తీసుకోగల తెగువ, సత్తా దానికి లేదని చెప్పడమే సత్యమవుతుంది. 2024 సార్వత్రక ఎన్నికలలో కాంగ్రెస్ 'పునరుద్ధరణ' లేదూ, మరింత కచ్చితంగా చెప్పాలంటే బతికి బట్టకట్టిన పరిస్థితి కారణంగా రాహుల్‌గాంధీ నాయకత్వం పట్ల సద్భావం పెరిగింది. ముఖ్యంగా సొంత పార్టీ నేతల నుంచి గౌరవాద రాలను ఆయన తిరుగుల ేకుండా సముపార్జిం చుకు న్నారు. భారత రాజ్యాంగ ప్రతిని ఎత్తిచూపుతూ జాతి నిర్మాణానికి అది నిర్దేశించిన విధివిధానాలను వివరిస్తూ బీజేపీ మహాశక్తిని ఆయన సమర్థంగా ఎదుర్కొన్నారు. ప్రత్యర్థులు పరిహసించి నప్పటికీ కాంగ్రెస్‌లో ఆయన స్థానం మరింత సుదృఢమయింది.

## పార్లమెంటులో తగ్గిపోతున్న చర్చలు

ఆయన మాటలలోని వ్యంగ్యాన్ని నేను అర్థం చేసుకున్నాను. నిజానికది ఎవరికైనా అవగతమవుతుంది. పార్లమెంటరీ సమావేశాలు ప్రారంభమవడానికి ముందు ఆనవాయితీగా నిర్వహించే అఖిలపక్ష సమావేశంలో ఉభయ సభల్లో చర్చలకు, చట్టాల నిర్మాణానికి సహకరించాలని ప్రతిపక్షాలకు ప్రభుత్వాధినేతలు విజ్ఞప్తి చేయడం పరిపాటి. ఆ ప్రకారమే డిసెంబర్ 1, 2025న పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే ముందు పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ సందే శంలో 'సత్ఫలితాలను సాధించే నిర్మాణాత్మక చర్చలు వేదికగా పార్లమెంటు భాసించాలే కానీ, స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నాటకీయ ప్రవర్తనలకు తావు కాకూడద'ని నొక్కి చెప్పారు. పార్లమెంటు సమస్త సభ్యులు, ప్రత్యేకించి ఒకటి రెండు పార్టీల నుద్దేశించి ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. శీతాకాల సమావేశాల ఆరం?భానికి ఇదొక అశుభ సూచకమేనని చెప్పాలి. మోదీ వ్యాఖ్యలను మరింత వివరంగా ఉటంకించవలసిన అవసరమున్నది: 'దురదృష్టవశాత్తు ఎన్నికలలో తమ ఓటమిని జీర్ణించుకోలేని పార్టీలు ఒకటి రెండు ఉన్నాయి. బిహార్ ఎన్నికల ఫలితాలు వెలువడి చాలా రోజులు అయిందని, పరాజితులు తమ పరాభవ భారం నుంచి కోలుకుని ఉంటారని నేను భావించాను. అయితే తాజాగా ఆ పార్టీల ప్రకటనలు విన్న తరువాత బిహార్ ఓటమి వారిని ఇప్పటికీ కలచివేస్తోందని అర్థమయింది... నినాదాలు చేసేందుకు దేశంలో చాలా ప్రదేశాలు ఉన్నాయి. మీరు ఇప్పటికే ఓడిపోయిన చోట పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సమీప భవిష్యత్తులో ఓడిపోనున్న రాష్ట్రాలలో కూడా మీరు పెద్ద పెట్టున నినాదాలు చేయవచ్చు. అయితే ఇక్కడ, పార్లమెంటులో నినాదాలకు కాకుండా విధానాలపై చర్చలకు ప్రాధాన్యమివ్వాలి'. ప్రాంతీయ పార్టీలపై కూడా మోదీ వ్యంగ్య విమర్శనాస్త్రాలను సంధించారు. 'కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉన్నది. అక్కడ సుదీర్ఘకాలంగా అధికారంలో ఉన్న నాయకులు ప్రజల మధ్యకు వెళ్లలేకున్నారు. అయితే వారు పార్లమెంటుకు వచ్చి తమ ఆగ్రహాన్ని ఇక్కడ వ్యక్తం చేస్తున్నారు'. పార్లమెంటు సమావేశాలు ప్రారంభమయ్యే ప్రతిసారీ తాము దేనికీ భయపడమని, దేనినీ గోప్యంగా ఉంచవలసిన అవసరం తమకు లేదని, పార్లమెంటులో ఏ అంశంమీదనైనా చర్చించడానికి సంసిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం ఉద్ఘోషిస్తుంది. అయితే ఈ నిర్నిబంధ స్వేచ్ఛకు ఒక అవరోధం ఉన్నది. అది 'నియమాలకు లోబడి చర్చ జరపాలనే' షరతు.

పార్లమెంటరీ కార్యక్రమాల నిర్వహణకు ఒక స్పష్టమైన, కచ్చితమైన నియమావళి ఉన్నది. ఆ నియమాలకు భాష్యం చెప్పడం, వాటిని అనువర్తింపచేయడమనేది ఆయా పార్లమెంటరీ రాజకీయ పక్షాల నాయకులతో సంప్రదించి సభాపతులు (లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్) తరచు ఆయా పార్లమెంటరీ పక్షాల నాయకులను సంప్రదించి తీసుకునే నిర్ణయాల మేరకు ఉంటుంది. బిల్లులు, బడ్జెట్ ప్రవేశపెట్టడం ప్రభుత్వ అజెండా. ప్రశ్నోత్తరాల సమయం (క్వశ్చన్ అవర్)లో చర్చను అనుమతించరు. ప్రతిపక్షాల అభ్యర్థన మేరకు నిజమైన, స్వేచ్ఛాయుత చర్చ వాయిదా తీర్మానం ద్వారా మాత్రమే జరుగుతుంది లేదా స్వల్ప వ్యవధి చర్చ ద్వారానో లేక సావధాన తీర్మానం ద్వారానో జరుగుతుంది. ఇవి సువ్యవస్థితమైన, మొదటి నుంచీ అనుసరిస్తున్న పార్లమెంటరీ పద్ధతులు, సంప్రదాయాలు. వాయిదా తీర్మానాన్ని, కొన్ని కారణాల వల్ల, ప్రభుత్వానికి అభిశంసనగా పరిగణిస్తున్నారు. దీనికి సంబంధించిన నియమం స్పష్టంగా ఉన్నది. లోక్‌సభ కార్యక్రమాల నియమావళిలో 57వ నియమం ఇలా ఉన్నది: భారత ప్రభుత్వ బాధ్యతతో ముడివడి ఉన్న, ఇటీవల సంభవించిన నిర్దిష్ట సంఘటనలపై వాయిదా తీర్మానం ద్వారా చర్చకు తొలుత నోటీసు ఇవ్వాలి. రాజ్యసభలో తక్షణ ప్రాధాన్యమున్న వ్యవహారంపై చర్చకు ముందుగా నిర్ణయించిన సభా కార్యక్రమాలను నిలిపివేసేందుకు ఎగువ సభ కార్యక్రమ నియమావళిలోని 267వ నియమం అనుమతిస్తుంది. స్వల్ప వ్యవధి చర్చ లోక్‌సభలో నియమం 193 ప్రకారం, రాజ్యసభలో నియమం 176 ప్రకారం జరుగుతుంది. తక్షణ ప్రజా ప్రాధాన్యమున్న అంశాలపై స్వల్ప వ్యవధి చర్చ జరుగుతుంది. సావధాన తీర్మాన నోటీసు చాలా నిరపాయకరమైనది. తక్షణ ప్రజా ప్రాధాన్యమున్న అంశాన్ని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు లోక్‌సభ కార్యక్రమాల నియమాళిలో 197వ నియమం, రాజ్యసభ కార్యక్రమాల నియమావళిలో 180వ నియమం సభ్యులను అనుమతిస్తుంది. సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన విషయమై మంత్రి ప్రకటన చేయవలసి ఉంటుంది. సరే, నరేంద్ర మోదీ ప్రభుత్వం పదకొండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన తరువాత పార్లమెంటరీ చర్చలు ఎలా జరుగుతున్నాయో చూద్దాం. ప్రతిపక్షాలకు ప్రతి ద్వారమూ, ప్రతి గవాక్షమూ క్రమంగా మూసుకుపోయాయని నిశ్చయంగా చెప్పక తప్పదు. మోదీ సర్కార్ అంతకంతకూ మొండిగా వ్యవహరిస్తుండడంతో పార్లమెంటరీ చర్చల పరిస్థితి దిగజారిపోయింది. నరేంద్ర మోదీ ప్రభుత్వం మొదటి పర్యాయం అధికారంలోకి వచ్చినప్పుడు వాయిదా తీర్మానం ద్వారా చర్చకు భయపడింది. అటువంటి తీర్మానం ద్వారా చర్చవల్ల తన ప్రతిష్ఠకు కళంకం ఏర్పడుతుందని భావించడమే అందుకు కారణం. స్వల్ప వ్యవధి చర్చలు లేదా సావధాన తీర్మానం నోటీసులకు అభ్యంతరం చెప్పలేదు. అయితే ద్వితీయ పర్యాయం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రెండు రకాల చర్చల పట్ల కూడా మోదీ సర్కార్ అసహనం ప్రదర్శించింది. ద్వారం మూసివేసినా, కిటికీలను తెరిచే ఉంచింది. మూడోసారి కనీస మెజారిటీ కంటే తక్కువ సీట్లు మాత్రమే సాధించుకుని, మిత్రపక్షాల మద్దతుతో అధికారంలోకి వచ్చిన తరువాత గవాక్షాలను సైతం మూసివేసింది. దీన్నెలా అర్థం చేసుకోవాలి? చర్చకు యోగ్యమైన తక్షణ ప్రజా ప్రాధాన్యమున్న సంఘటనలు, పరిణామాలు ఏవీ సంభవించలేదని భావించాలా? విషాదమేమిటంటే లోక్‌సభలో కంటే రాజ్యసభలో చర్చలు చాలా తక్కువగా జరుగుతున్నాయి. అసలు జరగని సందర్భాలు కూడా ఉన్నాయి. నాటి సభాపతే అందుకు కారణమని పలువురు సభ్యులు భావిస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో రాజ్యసభకు కొత్త చైర్మన్ ఎన్నికయ్యారు. రాజ్యసభ చైర్మన్ విధులు, బాధ్యతలు ఆయనకు కొత్త కనుక వాటి నిర్వహణ పద్ధతులు, మెళకువలను సమగ్రంగా అవగాహన చేసుకునే దశలో ఉన్నారు.

# స్టైలిష్ ఉస్తాద్ భగత్ సింగ్..

### పవన్ కల్యాణ్ ప్రోమో లుక్ అదిరిందంతే..!



పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రాన్ని లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ముందుగా ప్రకటించిన ప్రకారం మేకర్స్ ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ లుక్‌ను విడుదల చేశారు. మీరు ప్రేమించిన, ప్రశంసించిన, విజిల్ వేసిన పవర్ స్టార్‌ను తీసుకురాబోతున్నాం. ఇప్పుడు మరింత ఎనర్జీ, స్టైలిష్ మూమెంట్స్‌తో ఉస్తాద్ భగత్ సింగ్ మొదటి సింగిల్ ప్రోమో డిసెంబర్ 9న సాయంత్రం 6.30 గంటలకు విడుదల అవుతుందని ట్వీట్ చేశారు మేకర్స్. పవన్ కల్యాణ్ నయా స్టైలిష్ లుక్‌క్ ఫిదా అవుతున్నారు అభిమానులు. భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్‌లో తనదైన మ్యానరిజంతో సాగుతున్న పవన్ కల్యాణ్ డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మార్చి 26న 2026కు విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# నా దారి రహదారి అంటున్న నరసింహా..

### తలైవా మళ్లీ వచ్చేస్తున్నాడు




ప్రతీ యాక్టర్ కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాలుండటం చూస్తూనే ఉంటాం. అయితే ఇండస్ట్రీని షేక్ చేసి ట్రెండ్ చేసిన సినిమాలు అరుదుగా వస్తుంటాయి. అలాంటి ఆణిముత్యాల్లో ఒకటి నరసింహ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం నరసింహ. కేఎస్ రవికుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీలో శివాజీ గణేశన్, రమ్యకృష?, సౌందర్య కీలకపాత్రల్లో నటించారు. 1999లో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మూవీ ఇప్పటికీ ఎప్పటికీ ఆల్‌టైం ఫేవరేట్‌గా నిలుస్తుందని.. సినిమాలో వచ్చే డైలాగ్స్ చెప్పేస్తాయి. కాగా సిల్వర్ స్క్రీన్‌పై మరోసారి ఈ మ్యాజిక్‌ను చూడాలనుకునే వారి కోసం అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. రజినీకాంత్ బర్త్‌డే సదరరేగా 2025 డిసెంబర్ 12న థియేటర్లలో గ్రాండ్‌గా రీరిలీజ్ చేస్తున్నట్టు సౌందర్య రజినీకాంత్ ట్వీట్ చేసింది. అప్పట్లో ఈ చిత్రం 200కుపైగా థియేటర్లలో గ్రాండ్‌గా స్క్రీనింగ్ అయింది. మళ్లీ పాతికేళ్ల తర్వాత థియేటర్లలోకి రాబోతున్న ఈ చిత్రానికి బాక్సాఫీస్ ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేయబోతుందని సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇంకేంటి మరి మరోసారి నరసింహను సిల్వర్ స్కీన్‌పై చూసేందుకు రెడీగా ఉండండి. 50 వసంతాలు.. వన్ అండ్ ఓన్లీ రజినీకాంత్.. తన చరిష్మా, మ్యానరిజం, హ్యూమానిటీతో, బిగ్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేశారు. ఆయన నటించిన ఐకానిక్ క్రియేషన్స్‌లో ఒకటి. సూపర్ స్టార్ స్వయంగా నటిస్తూ నిర్మించిన చిత్రం పడయప్ప 25 ఏండ్ల మళ్లీ మీ ముందుకు అంటూ షేర్ చేసిన గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతోంది.

# ఇట్స్ ఓకే గురు' తప్పకుండా అందరినీ అలరిస్తుంది : మెహర్ రమేష్



సాయి చరణ్, ఉషశ్రీ హీరో హీరోయిన్స్‌గా నటిస్తున్న చిత్రం 'ఇట్స్ ఓకే గురు'. మణికంఠ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని క్రాంతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా డిసెంబర్ 12 రిలీజ్ కానుంది. ఈ సందరరేగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఇట్స్ ఓకే గురు' టైటిల్ చాలా బాగుంది. అందరికీ రీచ్ అయింది. కంటెంట్ చూస్తుంటే లవ్ స్టోరీలా అనిపిస్తుంది. విజువల్స్ మ్యూజిక్ అన్ని బాగున్నాయి. లవ్ స్టోరీ కి మ్యూజిక్ విజువల్స్ బాగుంటే 60% సినిమా హిట్ అయినట్టే. సినిమాని మంచిగా ప్రమోట్ చేసి జనాల్లోకి తీసుకెళ్లాలని కోరుకుంటున్నాను. హీరో చరణ్ హీరో ఈజ్ బాగుంది. హీరోయిన్ జయసుధ గారు లాగా అనిపించారు. ఈ ఇద్దరికీ మంచి కెరీర్ ఉండాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ డైరెక్టర్ మెహర్ రమేష్ మాట్లాడుతూ.. నేను ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం సినిమాకి పూరి జగన్నాథ్ గారి దగ్గర అసిస్టెంట్ గా పని చేశాను. బడ్జెట్ తో సంబంధం లేకుండా సబ్జెక్ట్ ని నమ్మి చేసిన సినిమా అది. ఆ సినిమా తర్వాత రవితేజ, పూరి జగన్నాథ్ గారు మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఈ సినిమా చూస్తుంటే నాకు మంచి సబ్జెక్టు ఉన్నట్టు అనిపిస్తుంది. డైరెక్టర్ మణికంఠ, టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. చిన్న సినిమాల్లో చాలా అదుతేంగా ఆడుతున్నాయి. ఈ సినిమా కూడా చాలా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఇందులో ఒక సాంగ్ నాకు చాలా నచ్చింది. మణికంఠ తీసిన కొత్తపెళ్లికూతురు షార్ట్ ఫిలిం నాకు చాలా ఇష్టం. ఈ సినిమాని కూడా చాలా కష్టపడి మంచి సబ్జెక్టు రాసుకొని తీసాడు. మేము కలిసి త్వరలోనే ఒక వెబ్ సిరీస్ కూడా చేయాలని ఉంది. ఈ సినిమా హీరో చరణ్ లో చాలా మంచి ఈజ్ ఉంది. తన పరామేన్స్ నాకు చాలా నచ్చింది. మణికంఠ తన కాంబినేషన్లో మరో సినిమా రావాలని కోరుకుంటున్నాను. మ్యూజిక్ డైరెక్టర్ మోహిత్ మాట్లాడుతూ.. ఇది నా ఐదో సినిమా ఇందులో అన్ని పాటలు చేశాను. మా మ్యూజిక్ టీమ్ అందరికీ థాంక్యూ తప్పకుండా ఈ సినిమా మీ అందరిని అలరిస్తుంది. డైరెక్టర్ మణికంఠ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మెహర్ రమేష్ గారికి ధన్యవాదాలు. ట్రైలర్ మీ అందరికి నచ్చినందుకు ఆనందంగా ఉంది. ఇది చాలా పెద్ద జర్నీ. ఈ జర్నీలో నా కోసం నిలబడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. మా హీరో హీరోయిన్స్ ఈ సినిమా కోసం చాలా కష్టపడి వర్క్ చేశారు. అది మీకు స్క్రీన్ మీద కనిపిస్తుంది. ఇట్స్ ఓకే గురు అనేది ఒక మంత్ర. ఎన్ని సమస్యలు వచ్చినా ఇట్స్ ఓకే అని ముందుకెళ్ళిపోతే లైఫ్ చాలా ఆనందంగా ఉంటుంది. అదే ఈ సినిమాలో ఉంది. మన మనసుతో మనం వైవా చేసుకుంటే ఎలా ఉంటుందో అదే మా సినిమా. అందరూ థియేటర్స్ కి వచ్చి సినిమా చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని అలరిస్తుంది ప్రొడ్యూసర్ క్రాంతి ప్రసాద్ మాట్లాడుతూ.. చాలా మంచి టీం తో చేస్తున్న సినిమా ఇది. నేను స్వతహాగా మార్చల్ ఆర్ట్స్ ట్రైనర్ ని. 30 గోల్డ్ మెడల్స్ కూడా వచ్చాయి. మన దైనందిన జీవితంలో చిన్న విషయాలకు కూడా డిప్రెషన్ లోకి వెళ్లిపోతుంటాము. చిన్న చిన్న వాటికి కూడా సూసైడ్ చేసుకుంటున్నారు. ఈ సినిమాలో ఎమోషన్స్ ని ఎలా అధిగమించాలి అనేది చాలా అదుతేంగా ఉంటుంది. డిప్రెషన్ లో ఉన్న వాళ్ళు ఈ సినిమా చూస్తే డిప్రెషన్ నుంచి బయటకు వచ్చేస్తారు. మంచి లవ్ స్టోరీ పాటు అన్ని ఎమోషన్స్ ఇందులో ఉన్నాయి. కచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది. హీరో సాయి చరణ్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. రమేష్ గారికి థాంక్యూ. ఇట్స్ ఓకే గురు టైటిల్ నా లైఫ్ లో చాలా కనెక్ట్ అయింది, రవి బాబు గారితో నా ఫస్ట్ సినిమా చేసిన తర్వాత ఎమోషనల్ గా మెంటల్ గా చాలా లో అయ్యాను. చాలా విమర్శలు ట్రోలింగ్ ఇప్పటికీ వస్తున్నాయి. జీవితంలో ఏం చేయాలో తోచని సమయంలో.. మా అమ్మ ఎన్ని కష్టాలు వచ్చినా పర్వాలేదు ఇట్స్ ఓకే ప్రయత్నించమని చెప్పింది. ఆ మాట నాలో ఎంతో ఎనర్జీని నింపింది. అక్కడి నుంచి ప్రతిక్షణం మళ్లీ కొత్తగా ప్రయత్నిస్తూనే ఉన్నాను. అలాంటి సమయంలో ఈ సినిమా ఈ సినిమా వచ్చింది. టైటిల్ ఇట్స్ ఓకే గురు అని చెప్పారు. అది నాకు చాలా పర్సనల్ కనెక్షన్ అనిపించింది. డిసెంబర్ 19న ఈ సినిమా థియేటర్స్ లో రిలీజ్ అవుతుంది. తప్పకుండా ఈ సినిమా అందరికి కూడా పర్సనల్గా కనెక్ట్ అవుతుంది. హీరోయిన్ ఉషశ్రీ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మెహర్ రమేష్ గారి సినిమాలో ప్రభాస్ గారికి సిస్టర్ గా చేశాను. నాకు చైల్డ్ ఆర్టిస్ట్ గా అవకాశం ఇచ్చిన డైరెక్టర్ ఈరోజు మెయిన్ లీడ్ గా నేను చేస్తున్న సినిమాకి గెస్ట్ గా రావడం చాలా ఆనందంగా ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన మా ప్రొడ్యూసర్ డైరెక్టర్ కి థాంక్యూ. ఈ సినిమా నాకు చాలా స్పెషల్. హీరోయిన్ గా మీ ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది మా టీమ్ అందరికీ థాంక్యూ. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది ఈస్ట్ వెస్ట్ సీఈవో రాజీవ్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమా టైటిల్ జనాల్లోకి వెళ్ళింది. ప్రమోషన్స్ ని కూడా చాలా కొత్తగా చేశారు. మణికంఠ చాలా పాషన్ వున్న డైరెక్టర్. హీరో హీరోయిన్స్ సోషల్ మీడియాలో చాలా చక్కగా ప్రమోషన్స్ కూడా చేశారు. ఇది యూత్ చూడాల్సిన సినిమా. ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుంది.

# మన శంకర వర ప్రసాద్ గారు టీం క్రేజీ అప్‌డేట్..

### ఇప్పుడేం షూట్ జరుగుతుందో తెలుసా..?



టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతోంది. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెంకటేశ్ గెస్ట్ రోల్ పోషిస్తున్నాడు. ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం హైదరాబాద్‌లో చిరంజీవిపై సోలో సాంగ్‌ను చిత్రీకరిస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఆట సందీప్ ఈ సాంగ్‌ను కొరియోగ్రఫీ చేస్తున్నాడు. రెండు రోజుల క్రితం చిరంజీవి, వెంకటేశ్‌పై వచ్చే స్పెషల్ సాంగ్ షూట్‌ను పూర్తి చేశారు మేకర్స్. ఈ పాట సినిమాకే హైలెట్‌గా ఉండబోతుందని.. త్వరలోనే పూర్తి వివరాలపై క్లారిటీ వస్తుందని టాక్. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడు తుండగా.. శశిరేఖ సాంగ్ కూడా మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ మూవీలో వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల (సంక్రాంతికి వస్తున్నాం) ఫేం బుల్లిరాజు) కీలక పాత్రలు పోషిస్తు న్నారు. ఈ మూవీని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణుప్రసాద్ హెూం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకు మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుక గా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# టీవీకే చీఫ్ విజయ్‌కు షాక్..

### రోడ్ షోకు నో పర్మిషన్

టీవీకే (తమిళగ వెట్రి కజగం) అధినేత, నటుడు విజయ్‌కు తమిళనాడు పోలీసులు షాకిచ్చారు. టీవీకే రోడ్ షోకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ నెల 16న ఈరోడ్‌లో విజయ్ రోడ్ షోకు టీవీకే సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో రోడ్ షోకు 75 వేల మంది వరకు వస్తారని పోలీసులు అంచనా వేసినట్టు సమాచారం. ఈ మేరకు తొక్కిసలాట జరిగే ప్రమాదముందని భావిస్తున్న పోలీసులు కార్నర్ మీటింగ్‌కు అనుమతిని నిరాకరించారు. మరోవైపు ఫంక్షన్ హాల్‌లో సమావేశానికి కూడా పోలీసులు అనుమతి ఇవ్వలేదు. మరి విజయ్ ఎలాంటి నిరయం తీసుకుంటారనేది ఆసక్తి నెలకొంది. విజయ్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో కరూర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో జరిగిన తొక్కిసలాట లో 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# నవీన్ జిందాల్ కుమార్తె పెళ్లి వేడుక..

### షారుఖ్ పాటకు డ్యాన్స్ చేసిన సుప్రియా సూలే, మొయిత్రా, కంగనా!




రాజకీయాల్లో తీవ్ర వైరుధ్యాలు ఉన్నప్పటికీ, వ్యక్తిగత వేడుకల్లో మాత్రం నేతలు ఎంత సరదాగా ఉంటారో తెలియజేస్తూ ఒక ఆసక్తికర వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బీజేపీ ఎంపీ, ప్రముఖ పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్ కుమార్తె రిసెప్షన్ వేడుక శనివారం ఘనంగా జరుగగా.. దేశంలోని రాజకీయ, సినీ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అయితే ఈ వేడుకలో భాగంగా, ఎన్‌సీపీ నాయకురాలు సుప్రియా సూలే, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, అలాగే ఇటీవల బీజేపీ ఎంపీగా ఎన్నికైన సినీ నటి కంగనా రనౌత్ కలిసి చేసిన డాన్స్ చేశారు. బాలీవుడ్ సూపంస్టార్ షారుఖ్ ఖాన్ నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'ఓం శాంతి ఓం' లోని ఉల్లాసభరితమైన పాటకు కలిసి ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. నిత్యం ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకునే వీరందరూ ఒకే వేదికపై కలిసి డ్యాన్స్ చేయడంతో ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

జనరల్ న్యూస్
సోమవారం,08-12-2025

# మండల కేంద్రంలో బరిలో వున్న సర్పంచులు

**తొవ్వ స్వాగతం ప్రతినిధి నర్సింహులపేట, డిశంబర్. 06**
మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలకేంద్రంలో అధికార కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీకి తరుపున ఉత్తమ విద్యావంతుడు ఎర్ర వెంకట్రామనర్సయ్య ఎం. ఏ బి ఇ డి, అధికార రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి గా గుండాల బిక్షం, పోటీలో ఉండగా, కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ టీం మండల కో – ఆర్డినేటర్ చెలిమిల్ల గణేష్, కాంగ్రెస్ పార్టీ తరుపున పెదమాముల యాకయ్య, ప్రతిపక్ష పార్టీ భారత రాష్ట్ర సమితి నుండి నకిరేకంటి శివ ప్రసాద్ లు నలుగురు సర్పంచ్ పోటీలో వున్నారు. విరాంతా గ్రామానికి కావలసిన అభివృద్ధి పనులు చేయుటకు, వారికి తోచిన విధంగా వాగ్దానాలు చేస్తూ గ్రామంలో నేటి నుండి ప్రచారం కొనసాగిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ తరుపున ఇద్దరు పోటీదారులు ప్రచారం చేయడంతో ప్రతిపక్ష బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన యువ నాయకుడు నకిరేకంటి శివప్రసాద్ బ్యాంకు ఉద్యోగం వదిలి సర్పంచ్ బరిలో ఉండడంతో అతనే గెలుస్తాడని గ్రామ ప్రజలు బి ఆర్ ఎస్ నాయకులు అనుకుంటున్నారు. ఇదే నర్సింహులపేట గ్రామంలో కీ. శే. నాయిని మనోహర్ రెడ్డి దాదాపు నలభై సం. లు సర్పంచ్ గా పదవీ బాధ్యతలు చేపట్టడం విశేషం. స్వాతంత్ర్యం వచ్చి ఎన్నికలు మొదలైన నాటి నుండి గ్రామ సర్పంచ్ పదవికి ఎస్ సి రిజర్వేషన్ రావడం ఇది మొదటిసారి. ఎస్ సి లు ఐక్యతగా ఉండి ఒక్కరిని సూచించుతారని ప్రజలు అనుకున్నారు కానీ ఐదుగురు నిలబడడంతో ఎవరు గెలుస్తారని కోణంలో పార్టీలు ఎదురుచూస్తున్నారు.



1) దాదాపు 40 సం. లు పాలించిన ఉత్తమ సర్పంచ్ కీ. శే. నాయిని మనోహర్ రెడ్డి ఫైల్ ఫోటో.. 2)ఎర్ర వెంకట్రామనర్సయ్య భా జ పా సర్పంచ్ అభ్యర్థి
3) గుండాల భిక్షం రేషన్ డీలర్ కాంగ్రెస్ పార్టీ రెబల్ ఆభర్థి 4)చెలిమిల్ల గణేష్ కిసాన్ పరివార్ మండల కో ఆర్డినేటర్ 5:పెద్దమాముల యాకయ్య కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి,6:నకిరే కంటి శివప్రసాద్ బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి

## స్టూలు గుర్తుకు ఓటెద్దాం.

**ఉన్నత విద్యావంతుడిని గెలిపిద్దాం.**

**-4వ వార్డు పోరులో నిలిచిన పోస్ట్ గ్రాడ్యుయేట్.**

**తొవ్వ స్వాగతం ప్రతినిధి బయ్యారం,,డిసెంబర్ 7.**



బయ్యారం గ్రామపంచాయతి పరిధిలో ఉన్నత చదువులు చదివి వార్డు పోరులో నేను సైతం అంటూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 4వ వార్డుకు పోటీ చేస్తున్న అభ్యర్థి రచ్చ చంద్రమౌళి.కేవలం పదవుల కోసం నేను పోటీ చేయడం లేదని, గ్రామ,వార్డు సమస్యల పరిష్కారమే తన ప్రధాన అజెండాగా,గ్రామపంచాయితి నుండి వార్డులకి వచ్చే నిధులలో ప్రతి రూపాయిని నిజాయతీగా,పక్కాగా ప్రజల అవసరాలకు ఖర్చు చేయించడమే తన ధ్యేయంగా, అవినీతికి తావులేకుండా,వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నానని.ఆధునిక ఆలోచనలతో,సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన నన్ను ఆదరించి 4వ వార్డు ఓటరు మహాశయులు తమ అమూల్యమైన ఓటును స్టూలు గుర్తుకు వేసి వార్డు సభ్యునిగా గెలిపించి,ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని,4వ వార్డును అభివృద్ధి బాటలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నానని రచ్చ చంద్రమౌళి అన్నారు.

## వంతడుపుల గ్రామంలో ప్రచార హోరు..

### బారాస పార్టీ ముమ్మర ప్రచారం



**తొవ్వ స్వాగతం ప్రతినిది , నర్సింహులపేట, డిసెంబర్ 07**
సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని వంతడుపుల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థితో మాలోతు బాలు నాయక్ తో పాటు వార్డు సభ్యుల గెలుపు కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బారాస సర్పంచ్ అభ్యర్థి బాలు నాయక్ తనను సర్పంచ్ గా గెలిపించాలని కోరుతూ గ్రామంలో మాజీ సర్పంచ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుంభం సువీర్ రెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శిఅధ్యక్షులు బద్రు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు మంద అశోక్, తోపాటు నేతలతో కలిసి గడపగడపకు తిరుగుతూవిస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో గత ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దని ప్రజలను కోరారు అనంతరం తనకు కేటాయించిన కత్తెర గుర్తును ఓటర్లకు చూపుతూ ఓట్లను , అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బరిలో వున్న వార్డు సభ్యులు యాఖుబ్, మాజీ మైనార్టీ కాప్షన్ నెంబర్ సర్వర్ పాషా, బానోతు వెంకన్న, పోలోజు శ్రీనివాస చారి, సాయి తదితరులు ఉన్నారు

## గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేద్దాం.

### -గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిద్దాం.

### -పెద్దినేని శాంత(బేబీ)14వ వార్డు అభ్యర్థి.



**తొవ్వ స్వాగతం ప్రతినిది బయ్యారం,,డిసెంబర్ 7.**
బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పెద్దినేని శాంత(బేబీ)14వ వార్డు అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.ఆదివారం ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకమై అండగా ఉంటానని గ్రామ సమస్యలు పూర్తి అవగాహన ఉందని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని 14వ వార్డు మెంబెర్ గా పోటీలో ఉన్నానని నా గ్యాస్ పొయ్యి గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా పెద్దినేని శాంత మాట్లాడుతూ బయ్యారం మండల కేంద్రంతో పాటు,కట్టుగూడెం గ్రామంలో 14వ వార్డు విస్తరించి ఉన్నందున గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే అందరూ కలిసికట్టుగా గ్యాస్ పొయ్యి గుర్తుపై ఓటు వేసి నాకు అవకాశం ఇవ్వాలి అని ఓటర్లను కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన

## బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.

**నర్సంపేట, డిసెంబర్ 07, తొవ్వ స్వాగతం ప్రతినిధి:**
వరంగల్ జిల్లా నర్సంపేటలో ఈనెల 5న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, బీసీ జెఏసి జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్




ముదిరాజ్ కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపుకై ప్రధాని వద్దకు అఖిలపక్ష బృందాన్ని తీసుకు వెళ్లాలని, పార్లమెంటులో బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆకాంక్షలను గౌరవించి సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఆనాటి కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రస్తుత టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటన చేశారని కానీ రిజర్వేషన్లు పెంచకుండానే స్థానిక సర్పంచ్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం వెళ్లడం జరిగిందని ఇప్పటికైనా ఇకముందు జరిగే జెడ్పిటిసి, యంపిటిసి, కౌన్సిలర్ల స్థానిక సంస్థల ఎన్నికల నాటికి బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేయాలని విన్నవించడం జరిగిందని అన్నారు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయించి బీసీల ఆకాంక్షలను గౌరవించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్,తో పాటాయకులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి 6వ వార్డు అభివృద్ధి చేస్తా.

**-6వ వార్డు అభ్యర్థి తిరుమల స్వర్ణలత...**

**-మీ అమూల్యమైన ఓటు స్టూలు గుర్తుకే వేసి భారీ మెజార్టీతో గెలిపించండి.**

**తొవ్వ స్వాగతం ప్రతినిది బయ్యారం,,డిసెంబర్ 7.**
బయ్యారం మేజర్ గ్రామ పంచాయతిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 6వ వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న తిరుమల స్వర్ణలతకు మీ



అమూల్యమైన ఓటు స్టూలు గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి పాటుపడగలరని తిరుమల స్వర్ణలత ప్రజలను కోరారు.గ్రామ పంచాయతీ 6వ వార్డు అభ్యర్థి స్వర్ణలత ఈ సందర్భంగా మాట్లాడుతు 6వ వార్డును మరింత అభివృద్ధి చేయడానికి వార్డు మెంబరుగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.డ్రైనేజీ వ్యవస్థతోపాటు,రోడ్లు, రోడ్ల పరిశుభ్రత,వీధిలైట్లు,అన్ని సౌకర్యాలతో పాటు వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.6 వార్డు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి వార్డు మెంబర్ గా ఒకసారి అవకాశం ఇచ్చి విజయం సాధించే విధంగా సహకరించాలని కోరారు.తనకు సహకరిస్తున్న వార్డు ప్రజలకు కృతజ్ఞతలు

## ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రచార ఖర్చును పకడ్బందీగా నమోదు చేయాలి...

### -ఎంపిడిఓ దీపిక.

**తొవ్వ స్వాగతం ప్రతినిది బయ్యారం,,డిసెంబర్ 7.**
పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ప్రచారంలో భాగంగా చేసే వ్యయం వివరాల నమోదు విషయమై రిజిస్టర్లు అభ్యర్థులు నిర్వహించాలని మండల ఎంపిడిఓ దీపిక అన్నారు.



బయ్యారం మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద అన్ని గ్రామాల సర్పంచ్,వార్డ్ మెంబర్లు గా పోటీ చేస్తున్న అభ్యర్థులు పాటించాల్సిన నియమాలపై అవగాహన సదస్సు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు ఖర్చుచెయ్యాలని, వార్డు మెంబెర్ 30 వేలు ఖర్చు చెయ్యాలి.అదేవిధంగా బయ్యారం, కొత్తపేట గ్రామ పంచాయతీలు 5 వేల జనాభా మించి ఉండడం వల్ల సర్పంచ్ అభ్యర్థికి 2.5 లక్షలు,వార్డు మెంబెర్ 50 వేలు ఖర్చు చెయ్యాలని సూచించారు.ఖర్చుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేసి ఎంపిడిఓ కార్యాలయంలో డిస్టిక్ అబ్జార్వర్స్ సమక్షంలో మూడు సార్లు తీసుకురావాలన్నారు.ఈ నెల 8,10,12 తేదీలలో ఖర్చు వివరాలు తెలపలన్నారు.అభ్యర్థులు 12 తారీకు సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగించాలన్నారు.ఖర్చు వివరాలు సరిగ్గా తెలపనిచో అభ్యర్థులు రాబోయే ఐదు సంవత్సరాలలో ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు,తహశీల్దార్ నాగరాజు,సిఐ రవి కుమార్,ఎస్ఐ తిరుపతి, ఎక్స్పెండెచర్ టీమ్,ఎంపీఓ చంద్ర మోహన్,పోటీ చేయుచున్న అభ్యర్థులు వారి తరపు ఏజెంట్లు,రెవెన్యూ,పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు

TGTEL/25/A0977
తొవ్వ స్వాగతం

# జిల్లా వార్తలు

సోమవారం,08-12-2025

## కాంగ్రెస్ రెబల్ సర్పంచ్ అభ్యర్థి గుండాల బిక్షం పార్టీ బహిష్కరణ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్

**తొవ్వ స్వాగతం ప్రతినిది, నర్సింహులపేట, డిసెంబర్. 07**



పార్టీ నిబంధనలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధిష్టాన సూచన మేరకు పార్టీ నిర్ణయాలకు అందరూ కట్టుబడి ఉండాలని క్రమశిక్షణ చర్యలు పాటించాలని అన్నారు. నర్సింహులపేట గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి గుండాల బిక్షం పార్టీకి అనుగుణంగా నడుచుకోకపోవడం వలన ఆయనను పార్టీ నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. తన సొంత నిర్ణయం కాదని అధిష్టానం నిర్ణయం ప్రకారం అభ్యర్థిగా యాకయ్యను ఎంపిక చేయడం జరిగిందని అయినప్పటికీ దీనికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా ప్రచారం చేయడం సబబు కాదని అన్నారు.డిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ ఆదేశాల మేరకు నడుచుకోవాలని సూచించారు.ఇప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోటోలు పెట్టుకొని ప్రచారం చేసుకునే నైతిక హక్కు వారికి లేదని ఆయన పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ వేముల జైపాల్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు దశ్రు నాయక్,బీసీ సెల్ అధ్యక్షుడు వెంకన్న,సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్,సర్పంచ్ అభ్యర్థి పెదమాముల యాకయ్య,సోషల్ మీడియా ఇన్చార్జి చిర్ర సతీష్, గూగులోతు రాజేందర్,కాస యాకయ్య, ఎర్ర రవి,దూరు యాకయ్య తదితరులు ఉన్నార

## బీఈడీ చదువుతూనే.. సర్పంచ్ బరిలో

**తొవ్వ స్వాగతం ప్రతినిది నర్సింహులపేట, డిశంబర్.07**



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని వశ్రామ్ తండా గ్రామ పంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా జాటోత్ అఖిలను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అఖిలా మాట్లాడుతూ.. ఎంబీఏ పూర్తి చేసి కాకతీయ యూనివర్సిటీలో బీఈడీ చదువుతూనే గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు.చదువుకున్న విద్యార్థిని నని,గెలిపిస్తే తండాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు.తనను గెలిపిస్తే రైతులు పండించిన పంటలకు గ్రామంలోనే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రారంభిస్తామని,గ్రామైక్య సంఘాల ద్వారా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తానని అన్నారు.చదువుకున్న విద్యార్థులను ఉద్యోగ పోటీ పరీక్షల్లో రాణించేందుకు కంప్యూటర్ల ద్వారా డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు.తండావాసులు ఆదరించి తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేయాల్సిందిగా ఆమె అభ్యర్థించారు.



## వాసవి క్లబ్ సేవా పురస్కారాలు.

**తొవ్వ స్వాగతం ప్రతినిధి డిశంబర్.07**




తొర్రూర్ తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వాసవి క్లబ్బులు చేసిన సేవా కార్యక్రమాలకు గాను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో రీజియన్ త్రీ మచ్చ సోమయ్య, రీజియన్ 2 బీజ్జాల అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సేవా పురస్కారాలు కార్యక్రమం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ కె సి జి ఎఫ్ ట్రెజరర్ మేడిశెట్టి రామకృష్ణ, ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరీ కల్వ హరికృష్ణ,లు హాజరు కాగా కార్యక్రమంలో అతిథులుగా వాసవి క్లబ్ రికాన్ అబ్జర్వర్ రామా ఉపేందర్, రికాన్ అబ్జర్వర్ ప్రొద్దుటూరి గౌరీ శంకర్, జిల్లా జాయింట్ సెక్రెటరీ సామ రామ్మూర్తి, రీజియన్ సెక్రటరీ మంచినీళ్ల నవీన్ కుమార్, జోన్ చైర్మన్ కొమరవెల్లి లింగమూర్తి, జోన్ చైర్మన్ ఎం మోహన్ రావు, జోన్స్ చైర్మన్ దాస సాయి తేజ, వదిన పెల్లి అనిల్ కుమార్ దీప, మచ్చ సురేష్, దారం గాయత్రి పాల్గొన్న కార్యక్రమంలో 2025 వాసవి క్లబ్ లకు చేసిన సేవలకు అవార్డులు ఇచ్చినారు. కార్యక్రమంలో వాసవి మాత చిత్రపటం దగ్గర జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ జాతీయ జెండా తో మార్చ్ ఫాస్ట్ అతిధులకు జాతీయ జెండాను అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొర్రూర్ వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ వాసవి చత్రపతి శివాజీ యూత్ క్లబ్ తొరూర్ ఆధ్వర్యంలో చిత్రాల నవీన్ కుమార్ చేసిన సేవా కార్యక్రమాలకు అవార్డుల ను అందించినారు. చాంబర్ ఆఫ్ కామర్స్ లో జరిగిన వాసవి క్లబ్ సేవా పురస్కారాలకు వాసవి క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ భవిష్యత్తులో వాసవి క్లబ్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని కోరినారు. కార్యక్రమంలో తొర్రూర్ సీనియర్ సిటిజన్ వాసవి క్లబ్ ను నూతనంగా ఏర్పాటు చేసినారు. క్లబ్బుకు నూతన అధ్యక్షులుగా బిజ్జాల. వెంకటరమణ, కోశాధికారిగా కే .చంద్రయ్య లు పదవి ప్రమాణ స్వీకారం చేసినారు. కార్యక్రమం లో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు కోశాధికారి గోపారపు నిరంజన్, వాసవి వనిత క్లబ్స్ అధ్యక్షురాలు చిధిరాల గీత, చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు చిదిరాల నిఖిల్ , ప్రధాన కార్యదర్శి కందుకూరి అఖిల్, వాసవి క్లబ్ సభ్యులు చౌడవరపు రాము చిదిరాల రవి , ప్రతాపని వెంకటేశ్వర్లు, మాడుగుల రామ్మూర్తి, మొదలగు వారు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుల పై సస్పెన్షన్ వేటు.

### పార్టికి వ్యతిరేకంగా పని చేస్తే చర్యలు తప్పవు .

### గ్రామ పార్టి అధ్యకులు వీరస్వామి.

**చెన్నరావుపేట, డిసెంబర్ 07, తొవ్వ స్వాగతం ప్రతినిధి:**



కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగ పని చేస్తే ఎంతటి వారికైనా సస్పెన్షన్ వేటు తప్పదని గ్రామ పార్టీ అధ్యక్షుడు నన్నుమాస వీరస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్వాల శ్రీనివాస్ అన్నారు. మండల పార్టీ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలోని పాత ముగ్ధ%శీ%పురం గ్రామంలో నిర్వహించిన కార్యకర్తలఅత్యవసర సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి సత్యం, నను మాస కుమారస్వామి పై పార్టీ సస్పెన్షన్ వేటు వేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ సీనియర్. నాయకులమని చెప్పుకుంటూ గ్రామంలో చేలా మని అవుతున్న ఇద్దరు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్య పెద్దీ సుదర్శన్ కి అమ్ముడు పోయారని ఆరోపించారు.స్థానిక పంచాయతీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ నాయకులు కావాలనే కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అవి ప్రజలు నమ్మవద్దని తెలిపారు.పంచాయతీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ అభ్యర్థికి మద్దతు పలికిన నేపథ్యంలో బండారి సత్యం ,ననుమాస కుమారస్వామి కి నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎలాంటి సంబంధం లేదని అన్నారు.గ్రామంలో పార్టీ పోటీ చేస్తుందని ,బీ ఆరే ఏస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోలేపల్లి భిక్షపతి, మంచిక బంటీ,డోనికల భార్గవ్,మదాసీ రమేష్, కట్టూరి లక్ష్మణ చారి,ఆలువాల స్వామి, బోత్త , జన్నురమేశ్ ,సంపత్,మదాశి రమేష్, సెంకేసి రంజిత్,హెూలీ తదితరులు పాల్గొన్నారు.

## మండల పార్టీ అధ్యక్షుడి వలన మాకు ప్రాణహాని ఉంది....

### కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి గుండాల బిక్షం...

**నర్సింహులపేట, డిసెంబర్.07**



:కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసే అధికారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ కు లేదని నర్సింహులపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ రెబల్ అభ్యర్థి గుండాల భిక్షం తీవ్రంగా విమర్శించారు.ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుండాల బిక్షం మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుని అనుమతి లేకుండానే ఏకపక్ష నిర్ణయాలతో మండల మొత్తంగా ఆయన చెప్పింది వేదంగా అన్నట్లుగా పార్టీని అస్తవ్యస్తంగా నడిపిస్తున్నాడని అన్నారు.ఏ రోజు కూడా కాంట్రాక్టు పనులు గాని,పథకాలు తనకు గాని అడగలేదని అన్నారు.ఆయన పార్టీ ముసుగులో ప్రతిపక్ష పార్టీలకు సహాయ సహకారాలు చేస్తున్నారని,డబ్బుల కొరకు అమ్ముడు పోయే వ్యక్తులము కాదని పార్టీ కొరకు కష్టపడ్డామని, ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఎన్నికలకు నిరంతరాయంగా కృషి చేశామని అన్నారు.ఒకే ఇంట్లో నాలుగు పదవులను అనుభవిస్తున్నారని దళితుల పట్ల మమకారం లేదని మమ్మల్ని అగౌరవ వపరుస్తున్నారని అన్నారు.అవకాశం వచ్చిన రిజర్వేషన్ సర్పంచ్ పదవి ఆయనకి ఇష్టం లేదని,ఆయనకు ఇష్టం ఉన్న అభ్యర్థులకు నడుచుకునే వ్యక్తికే అవకాశం ఇచ్చారని అన్నారు.మమ్ములను బెదిరింపులకు గురి చేస్తున్నాడని,అతనితో మాకు ప్రాణహాని ఉందని ఏం జరిగినా ఆయనే బాధ్యత వహించాలని మేము జీవితాంతం కాంగ్రెస్ పార్టీతోనే కొనసాగుతామని ఎమ్మెల్యే ఆధ్వర్యంలోనే పనిచేస్తామని అన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయికి పితృ వియోగం ...

### పలువురు నేతలు నాయకులు సంతాపం

౩



మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామోమోహన్ రెడ్డి తండ్రి పాల్వాయి శేషారెడ్డి (90) ఆదివారం మృతిచెందారు,కేసముద్రం కోరుకొండ పల్లి స్వంత గ్రామం కాగా సుమారు 50 సంవత్సరాలు క్రితం మహబూబాబాద్ కి వచ్చి ఈ ప్రాంతం లో వ్యవసాయం తో అనేక ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు వికాసా తరంగిణి సభ్యుడిగా సుదీర్ఘకాలం పని చేశారు ఆయనకు భార్య ఇద్దరు కుమర్తెలు ఓ కుమారుడు వున్నారు ,అయన మరణ వార్త తెలియగానే జిల్లా లోని పలువురు నేతలు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు .

https://epaper.thovvanews.in

TGTEL/25/A0977

తొవ్వ స్వాగతం

సోమవారం,08-12-2025

జిల్లా వార్తలు

# బీసీ ల 42 శాతం వాటా సాధన కోసం పోరాటం

## ఆత్మ బలిదానాలు వద్దు పోరాటాలతోనే సాధిద్దాం.

రాష్ట్ర ఇంటలేక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్.

## రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఉమ్మడి జిల్లా చైర్మన్ చందా.మల్లయ్య.

**తొవ్వ స్వాగతం ప్రతినిధి: తొర్రూరు డిసెంబర్ 07**



ఆత్మ బలిదానాలు వద్దని పోరాటాలతోనే బీసీల 42 శాతం రిజర్వేషన్ సాధిద్దామని రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పూరపాటి రమేష్ అన్నారు.ఆదివారం రాష్ట్ర బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ చంద మల్లయ్య ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారి ఆశయ సాధన సభ, ఆయన ఆత్మ శాంతికి పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ గుర్రపాటి రమేష్ మాట్లాడుతూ పార్లమెంట్ శీతాకాల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేయాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్ ప్రకటించే వరకు ఉద్యమాలు చేస్తామన్నారు. అని రాజకీయ పార్టీలోని బిసి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజీనామా చేసి బీసీ ఉద్యమంలోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలోఇంటలెక్చువల్ ఫోరం చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. వీరస్వామి, నాయకులు దామర ఉపేందర్, కొత్తూరు రమేష్, దొనికెన కుమారస్వామి,అన్నపురం వెంకన్న, కొదునూరి సుధాకర్, సాదు రాములు, మామిండ్లపల్లి నాగేష్, గంధం చంద్ర మూర్తి, పూసాల భాస్కరాచారి, పానుగంటి శీను, వంగాల సోమేశ్వర్,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రచారం ముమ్మరం

**తొవ్వ స్వాగతం ప్రతినిధి: డిసెంబర్ 07**



మండల కేంద్రంలో టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నకిరేకంటి శివప్రసాద్ ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కాలుసాని దామోదర్ రెడ్డి, బండ బిక్షం రెడ్డి ల ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇల్లులు తిరిగి పార్టీ కార్యకర్తలతో లేడీ బ్యాగ్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కర్ణ నాగన్న, మాజీ దేవస్థానం చైర్మన్ లు కొత్త రవీందర్ రెడ్డి, మిరియాల వెంకన్న, ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు మంద వెంకన్న, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు పోలేపల్లి భక్తి రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మంచినీళ్ల శ్రీనివాస్ రెడ్డి, సంక పెల్లి నరసింహారెడ్డి, భారి లింగయ్య, పెండెం యాదగిరి, తడబోయిన వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ సుక్య నాయక్, మదార్ తదితరులు పాల్గొన్నారు

# ఆదరించి సర్పంచుగా అవకాశం ఇస్తేగ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తా

రాజుల కొత్తపల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కొండ దామోదర్ రెడ్డి

## మహిళలు యువకులతో కలిసి గడపగడపకు ఉంగరం గుర్తుకు ఓటు వేయాలనివిస్తృత ప్రచారం

**తొవ్వ స్వాగతం ప్రతినిధి: డిసెంబర్ 07**
**నెల్లికుదురు, డిసెంబర్ 07**



గ్రామంలోని ప్రజలు ఆదరించి సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని రాజుల కొత్తపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండ దామోదర్ రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం ఆయన గ్రామంలోని నేతలతో కలిసి గడపగడపకు తిరుగుతూ ఓటర్లను తన కు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత ప్రభుత్వంలో చేయని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ ల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేదలకు అందించడమే తన ముందున్న లక్ష్యం అన్నారు. విద్య, వైద్యం, సాగునీరు, త్రాగునీరు గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. బిఆర్ఎస్ మోసపూరిత మాటలను నమ్మవద్దన్నారు. ప్రజాసేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తనపై నమ్మకంతో తనతో పాటు వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మాజీ ఎంపీటీసీ వెల్ది గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తూళ్ళ ప్రణయ్, రేవంత్ సైన్యం జిల్లా నాయకులు గడ్డమీది వేణు, మండల బాధ్యులు కొండా శ్రీనాథ్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుళ్ళ వెంకన్న, తోపాటు సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు



# అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ప్రకటించిన

## మాజీ సర్పంచ్ అంతటి పద్మా రమేష్ గౌడ్




యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: డిసెంబర్ 7

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి గర్భగుడి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు అనంతరం తెల్సూరి మల్లేష్ గురుస్వామి కుమారుడు మనీ చరణ్ తేజ్ కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, మేడి కృష్ణ కాడారి మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# అమ్మలా అందరికీ అందుబాటులో ఉంటా

ప్రజా సేవకు సిద్ధమంటున్న సర్పంచ్ అభ్యర్థి బండ సరోజ అంజిరెడ్డి

ఉంగరం గుర్తుకు ఓటెయ్యండి అభివృద్ధి చేసి చూపిస్తా

**యాదాద్రి జిల్లా :రామన్నపేటబీ తొవ్వ ప్రతినిధి: డిసెంబర్ 7**



అమ్మలా అందరికీ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని మండలంలోని జనం పెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండ సరోజ అంజిరెడ్డి తెలిపారు. తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని ఆమె కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో జనంపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె హామీ ఇచ్చారు. గ్రామాన్ని పతాక స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె స్పష్టం చేశారు. ప్రజా సేవకు సిద్ధమై గ్రామంలోని ప్రతి వార్డు గడపగడపకు ఆమె ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు.

# ఏకగ్రీవ సర్పంచ్ అభ్యర్థిని సన్మానించిన మండల పార్టీ అధ్యక్షులు

**తొవ్వ, నర్సింహులపేట, డిశంబర్. 07**



మహబూబాబాద్ జిల్లా నరసింహుల పేట మండలం లోని గోపతండ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి అజ్మీర రాజేందర్ ఏకగ్రీవ ఎన్నికఏకగ్రీవ ఎన్నిక అవడంతో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ కండువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దాసు నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి మహబూబ్ ఖాన్, బీసీ సెల్ అధ్యక్షుడు గుండాగాని వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్, దేవస్థానం చైర్మన్ వేముల విజయపాల్ రెడ్డి సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, కాస యాకయ్య, ఎండి మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమాలపై అవగాహన సదస్సు

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి బీడిసెంబర్ 7



రామన్నపేట మండలం నందు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయుచున్న సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఆదివారం స్థానిక జెపి ఫంక్షన్ హాల్ నందు ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఎన్నికల ఖర్చుపై అవగాహన అడిషనల్ డిఆర్డిఓ సురేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, తహసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి, వ్యయ పరిశీలకులు కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

Published and printed by; MUKESH VEERANTI.TGTEL/ 25/A0977.Cell no ;9398236146.7075529993. gmail.Thovvanews@gmail.com
Head office:THOVVA NEWS. #5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI.
FIRZADHIGUDA,MEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

TGTEL/25/A0977
తొవ్వ స్వాగతం
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి
సోమవారం, 08-12-2025

# జిల్లా వార్తలు

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

### అయ్యప్ప మాలదరులకు అన్నదానం



**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ స్వాగతం ప్రతినిధి: డిసెంబర్ 07 ప్రతినిధి: డిసెంబర్ 7:**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో శ్రీహరి పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో తెలుసూరి మల్లేష్ గురు స్వామి పెద్ద కుమారుడు మని చరణ్ తేజ్ జన్మదిన సందర్భంగా అయ్యప్ప స్వామి మాలాధారులకు అన్నదాన కార్యక్రమం, సన్నిధానంలో మహా పడిపూజ కార్యక్రమం రుద్రాల గోపాల్ గురుస్వామి కరకములచే అంగరంగ వైభవంగా పూజా



కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప దీక్షాపరులకు భక్త బృందానికి స్వామివారి తీర్థ ప్రసాదములు ఇచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ గురుస్వామి మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కేవలం దైవ సన్నిధిలో మాత్రమే దొరుకుతుందని ఈ రకంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి గ్రామంలో ప్రతిచోట నిర్వహించాలని భక్తి మార్గంలో సన్మార్గం దొరుకుతుందని ఈ సందర్భంగా అన్నారు, వీరి వెంట సన్నిధాన పీఠాధిపతి కడారి మల్లేష్ గురుస్వామి, గంట్ల రామ్ రెడ్డి గురుస్వామి, నేరటి మల్లేష్ గురు స్వామి, గుర్రం ముత్తయ్య గురుస్వామి, కడారి గణేష్ గురు స్వామి, తెలుసూరి వరుణ్ తేజ్ మణికంఠ స్వామి, కడారి పాపయ్య స్వామి కడారి సాయి శంకర్ స్వామి సన్నిధాన అయ్యప్ప దీక్షాపరులు మండలంలోని పలు

## వావిలాల మాజీ సర్పంచ్ బొల్లెపల్లి శ్రీను మాతృమూర్తి మృతి చాలా బాధాకరం

### మాజీ ఎంపీ, బారసా జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత

**తొవ్వ స్వాగతం ప్రతినిధి: , నెల్లికుదురు, డిసెంబర్ 07**

మండలంలోని వావిలాల మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ నాయకులు బొల్లెపల్లి శ్రీనివాస్ గౌడ్ మాతృమూర్తి అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు, బారసా జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆదివారం వావిలాల గ్రామానికి విచ్చేసి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పరామర్శించిన వారిలో భరసా జిల్లా నాయకులు ముత్యం వెంకన్న గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా నాయకులు బోడా లక్ష్మణ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుందర్ నాయక్, సోమయ్య గౌడ్ బారసా నాయకులు కుటుంబ సభ్యులు తదితరులున్నారు.



## దుర్గ భవాని మాత ఆశీస్సులతో సర్పంచుగా బరిలో నిలుస్తున్నా..

### మహిళనుఆదరించి అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి గుగులోతు భారతి దేవేందర్ నాయక్

### మహిళలు యువకులతో ముమ్మరంగా తండాల్లో ప్రచారం



**తొవ్వ, నెల్లికుదురు, డిసెంబర్ 07**

దుర్గ భవాని మాత ఆశీస్సులతో సర్పంచ్ గా బరిలో నిలుస్తున్నానని మహిళనైన తన ను ఆదరించి సర్పంచ్ గాఅవకాశం ఇస్తే గ్రామాన్ని శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేస్తానని దుర్గ భవాని తండా కాంగ్రెస్ సర్పంచ్ రెబల్ అభ్యర్థి గుగులోతు భారతి దేవేందర్ నాయక్ ప్రజలను కోరారు. ఆదివారం దుర్గ భవాని తండా పరిధిలోని భగ్న తండ, రామోజీ తండాలో మహిళలు యువకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ అమూల్యమైన ఓటును తనకు కేటాయించిన బ్యాటు గుర్తుపై వేసి సర్పంచుగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని తండాల్లో మౌలిక వసతుల కల్పన, త్రాగునీరు, గ్రామపంచాయతీ భవనం, పల్లె ధావకాన నిర్మాణం జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. మీ ఇంటి ఆడపడుచు గా అభ్యర్థిస్తున్నానని, మాయ మాటలు చెప్పే వ్యక్తుల ను నమ్మవద్దన్నారు. ఈ ప్రచారంలో మహిళలు యువకులు, తండా పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గరిక సత్యనారాయణ విస్తృత ప్రచారం




యాదాద్రి జిల్లా రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :డిసెంబర్ 7

రామన్నపేట పట్టణ కేంద్రంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గరికె సత్యనారాయణ తరువాత రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 3,4,5,8,9 వార్డుల్లో మరియు ఎస్సీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్





అక్రం, గోదాసు ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి బాలగోని మల్లయ్య వీరమల్ల వెంకటయ్య ఊట్కూరి భగవంతు గంగాపురం యాదయ్య సిహెచ్ మల్లేష్ వుట్కూరి కృష్ణ ఎన్నికల రమేష్ ఐలాపురం నరసింహ ఊటుకూరు శంకర్ పల్లె మల్లేష్ గంగాపురం నవీన్ ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతా

### నీర్నెముల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి

యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ స్వాగతం ప్రతినిధి:డిసెంబర్



07 ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు భారీ ర్యాలీ గా బయలుదేరి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉంగరం గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హాయంలోనే మన గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిరుపేద కుటుంబాలకు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,కళ్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు. గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆడపడుచులు,యువకులు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు.

## బ్యాట్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**యాదాద్రి జిల్లాబీరామన్నపేటబీ తొవ్వ ప్రతినిధిబీ డిసెంబర్ 7 :**




బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొమ్మాయిగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం నాడు వాడవాడలా తిరుగుతూ ఈ రోజు జోరుగా ప్రచారం చేపట్టారు. తప్పకుండా బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. తనను ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో గ్రామాభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రచారంలో గ్రామాల్లోని అన్ని వర్గాల ప్రజలు, యువత, కాంగ్రెస్ కార్యకర్తలు మద్దతుగా నిలుస్తున్నారు.



TGTEL/25/A0977
తొవ్వ స్వాగతం
,06-12-2025

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ దే గెలుపు

## ప్రజల మద్దతు కేసీఆర్ సంక్షేమానికే … …

### గ్రామాల్లో ప్రజలు బిఆర్ఎస్ బ్రహ్మరథం పడుతున్నారు .

కాంగ్రెస్ ప్రభుత్వ 420 బోగస్ హామీలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పిన మాజీ ఎమ్మెల్యే

పలు గ్రామాలలో బిఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**తొవ్వ స్వాగతం కేసముద్రం,డిసెంబర్ 8:**
కేసముద్రం మండలంలోబీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కేసముద్రం మండలంలో నామినేషన్ వేసినటువంటి సర్పంచ్ అభ్యర్థులు,వార్డ్ సభ్యుల అభ్యర్థులు,గ్రామ ఇంచార్జీలు,గ్రామ నాయకులతో పెనుగొండ రంగాపురం,కాట్రపల్లి, వెంకటగిరి, ఇంటికన్నె, అర్పణ పల్లి,కల్వల తాళ్లపూసపల్లి పలు గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజల నుండి టిఆర్ఎస్ పార్టీకి అశేష స్పందన లభించడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ…ఈ ప్రభుత్వం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతుంది.గడపగడపకు మన నాయకులు, కార్యకర్తలు తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు



మోసపోయారని, అప్పటికీ బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ మోసపోయి గుసపడవద్దని తెలియజేశారని,స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మద్దతు పార్టీ వైపే ఉన్నాయన్నారు. అభివృద్ధిని కోరుకునే కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అవ్వడం జరుగుతుందని అన్నారు.ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ…ప్రజలందరూ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన పథకాలను గుర్తుపెట్టుకుని గ్రామాలలో ఇంకా అభివృద్ధి సాధించుకోవాలంటే బిఆర్ఎస్ పార్టీ నుండి గ్రామపంచాయతీ ఎన్నికలలో నిలబడిన సర్పంచ్ అభ్యర్థులను, వార్డు మెంబర్లను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేష్,నజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్,కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, హరీష్ నాయక్ తాజా,మాజీ ముఖ్య సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జీలు,మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్ సోషల్ మీడియా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మేడారానికి పోటెత్తిన భక్తులు

ట్రాఫిక్ ను ముందునుంచే నియంత్రిస్తున్న జిల్లా పోలీసులు

**తొవ్వస్వాగతం ,ప్రతినిధి ,డిసెంబర్ 07**
మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సమీపిస్తున్న కొద్దీ, ములుగు జిల్లాలోని మేడారానికి భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తుతున్నారు, జాతర ప్రారంభం కాకముందే ముందస్తుగా వనదేవతలకు మొక్కులు చెల్లించుకోవడానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర వంటి ఇతర ప్రాంతాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివచ్చి, జంపన్నవాగులో స్నానాలు చేసి, అమ్మవారి గద్దెల వద్ద పూజలు చేసి, తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ప్రధాన జాతరకు నెల రోజుల ముందు నుంచే భక్తులు తరలివస్తున్నారు, ప్రత్యేకించి వారాంతాల్లో రద్దీ ఎక్కువగా ఉంటోందిఅందుకు అనుగుణంగా జిల్లా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ మొదలు పెట్టారు ఎక్కడ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పటిష్టభద్రతను ఏర్పాటు చేస్తున్నారు ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కెకెన్ సమీక్షిస్తూ పర్యవేక్షిస్తున్నారు

# ఎన్నికల ప్రచారానికి వస్తున్న ఎమ్మెల్యే సారూ…..

# సమస్యలు తీర్చాలె మీరు?

ఎస్సారెస్పీ నీళ్లురాక ఏళ్లయే… రోడ్ల దుస్థితితో బస్సులు రాకపాయె?

సమస్యలు ఎకరువు పెట్టనున్న ఎర్రబెల్లి గూడెం ప్రజలు



**తోవ్వ, నెల్లికుదురు, డిసెంబర్ 07** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఆయన సతీమణి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోరుతూ మండలంలో ప్రచారం నిర్వహించనున్నారు. ఈ క్రమంలో మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలో ప్రచారం నిర్వహించడం కోసం సోమవారం వారు రానున్నారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యేకు సమస్యలను ఏ కరువు పెట్టనున్నాట్లు విశ్వాస నియర్ సమాచారం. వివరాల్లోకి వెళితే మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలో ఏళ్ గాఎస్సారెస్పీ జలాలు రాక సరైన సమయంలో చెరువులు నిండక పంట పొలాలు బిడు పెడుతున్న తీరు స్పష్టం అవుతుంది. పాలకులు హామీలు ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా గత మూడేళ్లుగా కాచికల్ క్రాస్ రోడ్డు నుంచి ఎర్రబెల్లి గూడెం వరకు ఉన్న తారు రోడ్డును నిర్మాణం చేయకపోవడంతో నిత్యం పట్టణ ప్రాంతమైన తొర్రూరు, మండల కేంద్రమైన నెల్లికుదురుకు వెళ్లడానికి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా మహబూబాబాద్ పట్టణం నుంచి ఎర్రబెల్లిగూడం మీదుగా వరంగల్ కు వెళ్లే బస్సు సౌకర్యం సైతం నిలిపివేయడంతో ఆరోగ్యరీత్యా హాస్పిటల్స్ కు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా గ్రామంలోని యుపిఎస్ పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరిస్తారని ఎన్నికల్లో స్పష్టమైన హామీ లభిస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు. సమస్యల పై స్పష్టమైన హామీ రాకపోతే అధికార పార్టీ అభ్యర్థుల ఓటమి చవిచూసినట్లేనని ప్రజల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కొమ్ముగూడెంలో క్షుద్రపూజలు!

గాల్లో నిమ్మకాయ లేపి భూతాలను తరుముతున్న

.కొత్తగూడెం జిల్లా కొమ్ముగూడెంలో ఘటన

సోషల్ మీడియాలో వైరల్ **తొవ్వ స్వాగతం,డిసెంబర్ 8:**



సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతు ప్రపంచ జ్ఞానం అరచేతిలో పెట్టుకొన్నా ఈ యుగంలోనూ ప్రజలు మూఢ నమ్మకాలు వీడటం లేదు. ఇప్పటికీ క్షుద్రపూజలు చేస్తున్నారంటూ కొంత మంది ప్రజలు తీవ్ర భయాం దోళనకు గురవుతున్నారు.కొన్ని గ్రామాల్లోరాత్రులు దయ్యాలు భూతాలు తిరుగుతున్నాయని ప్రచారం లో వుంది ముఖ్యంగా అమావాస్య ,తిథి లలో చేతబడులు బాణమతులు చేస్తున్నారని కరీంనగర్ జిల్లా లో గాలి కబుర్లు చెక్కర్లు కొడుతున్నాయ్ ఈ క్రమంలోనే తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో క్షుద్రపూజల కలకలం రేపింది. ఆ ఊరి మాజీ సర్పంచ్ అభ్యర్థి క్షుద్రపూజలు చేస్తూ అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ మేరకు అన్నం రాసులపై మాంసం, రక్త తర్పణాలు చేస్తూ గాల్లోకి నిమ్మకాయను లేపిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. దీంతో గ్రామ ప్రజలు భయాందో ళనలో ఉన్నారు. డబ్బు కోసం మాజీ సర్పంచ్ అభ్యర్థి మూఢనమ్మకాలు వ్యాపింపజేస్తున్నాడని, పోలీసులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అమ్మను మించిన దైవం లేదు

**తొవ్వ స్వాగతం , హైదరాబాద్ డిసెంబర్ 07:**
అమ్మను మించిన దైవం లేదని ప్రముఖ న్యాయవాది బర్మ ఇందిర అన్నారు. కాసుల అనసూయ వెంకటేశం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో 'రోల్ ఆఫ్ మదర్ ఇన్ వన్స్ లైఫ్' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెలకట్టలేని ప్రేమకు నిలువెత్తు రూపం అమ్మ అని అన్నారు. భారతీయ సంస్కృతిలో అమ్మకు ఉన్నతమైన స్థానం కల్పించబడిందని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయలంలో తల్లికి అంటూ ప్రత్యేక రోజు లేదని అనునిత్యం మాతృమూర్తి పూజనీయులుగా భావించాలనే సంస్కారం మనదని అన్నారు. అమ్మ లేనిదే సృష్టిలేదని అన్నారు. ఈ సందర్భంగా భవాని, లక్ష్మాంజలి, హేమలత, పద్మప్రియ, విజయభారతి, రమా, ఆకుల రాణి తదితర మాతృమూర్తులను సత్కరించి అభినందించారు. పిల్లలు తల్లుల ప్రాముఖ్యతను, గొప్పతనాన్ని వివరిస్తూ ప్రసంగించిన తీరు అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ప్రథమ అనన్య, విశాంత్, ద్వితీయ వరుణ్, వర్ణిక, తృతీయ శృతిక, తన్వీలు గెలుపొందారు. కార్యక్రమంలో డాక్టర్ అఖిల్ కుమార్ జా, అడ్వొకెట్ కొమ్మిరెడ్డి కరమ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.సూర్యప్రకాష్ ట్రస్ట్ చైర్మన్ కాసుల మల్లికార్జున్, సీనియర్ ట్రస్టీ నర్రా దేవేందర్, సీనియర్ అడ్వొకేట్ కాసుల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

